RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 75 | శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 | పేజీలు : 4

## తెలంగాణలో రానున్న రోజులు మనవే: కెసిఆర్

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగానలో రాజకీయ గందరగోళం నెలకొంటుందని మాజీ సిఎం కెసిఆర్ అన్నారు. ఎన్నికల తర్వాత ఏం జరిగినా బిఆర్ఎస్ కే మేలు జరుగుతుందన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ నేతలతో కెసిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్ సభ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు, కార్యకర్తలు కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. లోక్ సభ అభ్యర్థులకు బి-ఫామ్ లు, ఎన్నికల ఖర్చు చెక్కలను కెసిఆర్ అందించారు. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. బిఆర్ఎస్ నేతలు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని సూచించారు. కొందరు నేతలు వెళ్లినంత మాత్రాన బిఆర్ఎస్ కు నష్టం ఏం లేదని చెప్పారు. త్వరలో బస్సు యాత్రతో ప్రజల్లోకి వస్తానన్నారు.

## వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య పోరు

హైదరాబాద్: ఇందిరా, రాజీవ్‌లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారని, తాను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే నేను తెలంగాణ నుంచి వచ్చానని ఆయన తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ, వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్‌లో 65 శాతం ఓట్లు వచ్చాయని, ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపి అభ్యర్థికి మాత్రమే కాదని, దేశానికి కాబోయే ప్రధానికి అని ఆయన అన్నారు.

### నేడు మహబూబ్‌నగర్, మహబూబాబాద్‌లో

## సిఎం పర్యటన

హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున నేడు నుంచి తన ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. బహిరంగ సభలు, రోడ్డు షోలతో ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు సిఎం రేవంత్ సిద్ధం అయ్యారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం మహబూబ్‌నగర్‌లో అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో సిఎం పాల్గొని, కార్నర్ మీటింగ్‌లో మాట్లాడనున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్‌లో జరిగే సభ కు సిఎం బయలుదేరి వెళ్లనున్నారు. ఇక రేపటి నుంచి సిఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఈ నెల 20వ తేదీన మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి సిఎం హాజరవుతారు. సాయంత్రం కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చేస్తారు. ఈ నెల 21వ తేదీన చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొంటారు. 22వతేదీ ఉదయం ఆదిలాబాద్‌లో నిర్వహించే కాంగ్రెస్ సభలో సిఎం పాల్గొంటారు.

### కేజ్రీవాల్‌ను హతమార్చేందుకు...

# బిజెపి కుట్ర

### : మంత్రి అతిషి



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను తీహార్ జైలులో హతమార్చడానికి కుట్ర జరుగుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ గురువారం ఆరోపించింది. కేజ్రీవాల్‌ను అంతం చేసేందుకు తీహార్ జైలులో ప్రయత్నం జరుగుతోందని ఢిల్లీ మంత్రి అతిషి ఆరోపించారు. గత కొద్ది రోజులుగా కేజ్రీవాల్ సుగర్ లెవల్స్ నిలకడగా ఉండడం లేదని ఆమె తెలిపారు. ఇన్సులిన్ కోసం అడిగినప్పటికీ తీహార్ జైలు అధికారులు ఆయనకు ఇవ్వడం లేదని విలేకరుల సావేశంలో ఆమె ఆరోపించారు. 30 సంవత్సరాలుగా డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఇన్సులిన్ ఇవ్వకపోవడం ఎటువంటి కుట్రని, అరివండ్ కేజ్రీవాల్‌ను చంపడానికి ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎన్నికలలో కేజ్రీవాల్‌ను ఓడించే శక్తి బిజెపికి లేదని ఆమె తెలిపారు. అదే కేజ్రీవాల్‌ను జైలులు బంధించి చంపాలని బిజెపి కుట్ర పన్నిందని ఆమె ఆరోపించారు. డయాబెటిక్ రోగి అయిన కేజ్రీవాల్ సుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకునేందుకు రోజూ 54 యూనిట్ల ఇన్సులిన్ వేసుకుంటారని అతిషి వివరించారు. డయాబెటిక్ రోగి కాబట్టే కేజ్రీవాల్ ఇంటి భోజనం తినేందుకు కోర్టు అనుమతించిందని ఆమె తెలిపారు. సుగర్ లెవల్స్ నలికడగా ఉండేందుకు ఆయనకు ఒక ప్రత్యేకమైన ఆహారం అవసరమని ఆమె చెప్పారు. తన అనుబంధ సంస్థ ఇడి ద్వారా కేజ్రీవాల్ ఆరోగ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ఈరోజు ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. అనారోగ్యం కారణం చెప్పి బెయిల్ పొందే ఉద్దేశంతో తన సుగర్ లెవల్స్ పెంచుకునేందుకు కేజ్రీవాల్ మామిడి పండ్లు, పూరీ, స్వీట్లు, తింటున్నారంటూ పెంచుకునేందుకు కోర్టులో ఇడి చేసిన వాదనను ఆమె ప్రస్తావిస్తూ కోర్టులో ఇడి పదేపదే అబద్ధాలు చెప్పిందని అన్నారు. కేజ్రవీవాల్ జైలులో చక్కెర కలిపిన టీ తాగుతున్నారని, స్వీట్లు తింటున్నారని కోర్టులో ఇడి చెప్పిందని, ఇది పచ్చి అబద్ధమని ఆమె చెప్పారు. డాక్టర్ సూచించిన స్వీట్నర్‌తో స్వీట్లు, టీ తీసుకోవడానికి కోర్టు అనుమతించిందని ఆమె వివరించారు. తన సుగర్ లెవల్ పెంచుకోవడానికి కేజ్రీవాల్ అరటి పండ్లు తింటున్నారని ఇడి అసత్యాలు చెప్పిందని ఆమె తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనపుడు చాక్లెట్లు, అరటి పండ్లు అందుబాటులో ఉంచుకోవాలని డయాబెటిక్ రోగులకు డాక్టర్లే సూచిస్తారని ఆమె తెలిపారు. సీరియస్ డయాబెటిస్ ఉన్నవారికి హఠాత్తుగా సుగర్ లెవల్స్ పడిపోతాయని, అటువంటి పరిస్థితిలో ప్రాణానికే ప్రమాదమని ఆమె చెప్పారు.

### ఇన్నేళ్లుగా...

## 'రాహుల్‌యాన్'ను లాంచ్ చేయలేకపోయింది



: రాజ్‌నాథ్ సింగ్

తిరువనంతపురం: కాంగ్రెస్ కంచుకోటగా చెప్పుకునే అమేథీ నియోజకవర్గం నుంచి ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో గాంధీ కుటుంబం నుంచి ఎవరు పోటీ చేస్తారో ఇంకా ఆ పార్టీ నిర్ణయించలేదు. దీనిపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "2019లో జరిగిన ఎన్నికల్లో అమేథీ నుంచి పోటీ చేసిన రాహుల్ ఓటమి చెందారు. అందుకే ఈసారి అక్కడ నుంచి పోటీ చేయడానికి ధైర్యం చేయలేక పోతున్నారు. ఈ ప్రభావంతో ఉత్తరప్రదేశ్ నుంచి కేరళకు కాంగ్రెస్ నేత వలస వచ్చారు. వయనాడ్ నియోజక వర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న రాహుల్‌ను మరోసారి తమ ఎంపీగా ఎన్నుకోవద్దని అక్కడి ప్రజలు భావిస్తున్నట్టు విన్నాను" అని రాజ్‌నాథ్ సింగ్ ఎద్దేవా చేశారు. భారత్‌లో ఎన్నో కొత్త అంతరిక్షప్రయోగాలు, ఇతర ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు ప్రయోగిస్తున్నా, హస్తం పార్టీ తమ యువనేత రాహుల్‌యాన్‌ను గత 20ఏళ్లుగా లాంచ్ చేయలేక పోతోంది. అంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరోవైపు అమేథీ నుంచి రాహుల్ గాంధీ పోటీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. ఆ స్థానం నుంచి రాహుల్ పోటీ చేయాలని తాను ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. అమేథీ నుంచి ఆయన ఎందుకు పోటీ చేయలేక పోతున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ఆ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలనే అంశంపై కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని రాహుల్ ఇప్పటికే స్పష్టం చేశారు.

### 15 సీట్లకే బిజెపి పరిమితం...

# తెలంగాణలో 14 స్థానాలు మావే



న్యూఢిల్లీ: దక్షిణాది ఓటర్ల మద్దతు కూడగట్టడం బిజెపికి అసాధ్యమని, రానున్న లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలలోని మొత్తం 130 సీట్లలో 15 సీట్లకు మిచంఇ ఆ పార్టీకి దక్కే అవకాశం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు ఎ రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ప్రత్యేకంగా తమిళనాడు, కేరళలో బలం పెంచుకునేందుకు బిజెపి దృష్టి సారించింది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ రెండు రాష్ట్రాలలో గత కొన్ని వారాలలో డజనుకు పైగా పర్యటనలు జరిపారు. అయితే ఆయన(మోడీ) ఆశిస్తున్న మద్దతు లభించే అవకాశం లేదని ఎన్‌డిటివికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాదిలోని 130 సీట్లలో 115 నుంచి 120 సీట్లను ఇండియా కూటమి గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అధికార బిఆర్‌ఎస్‌ను, బిజెపిని మట్టికరిపించి కాంగ్రెస్ పార్టీ విజయతీరాలకు చేర్చిన రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. దక్షిణాదివ్యాప్తంగా 130 సీట్లు ఉన్నాయి..బిజెపికి మహా అయితే 12 నుంచి 15 సీట్లు లభించవచ్చు. మిగిలినవన్నీ ఇండియా కూటమి ఖాతాలోకే వెళతాయి అని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. కేరళలోని అట్టింగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపి ప్రకవాశ్ తరఫున ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి ఎన్‌డి టివితో మాట్లాడుతూ కేరళలోని 20 లోక్‌సభ స్థానాలను ఇండియా కూటమే దక్కుంచుకుంటున్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

### సిఎం విజయన్...

# కమ్యూనిస్టు కాదు

హైదరాబాద్: ప్రధాని మోడీతో కేరళ సిఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార?ండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సిఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి కమ్యూనిస్టు ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్, కమ్యూనిస్టు కాదని, కమ్యూనలిస్టు అని ఆయన అన్నారు. మతతత్వ బిజెపితో కలిసి విజయన్ పని చేస్తున్నారని ఆయన తెలిపారు.



వాయనాడ్‌లో బిజెపి అభ్యర్థి సురేంద్రన్‌కు కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని ఆయన తెలిపారు. సొంత పార్టీ సిపిఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు.

# 144,00,00,000

## ఇది మన దేశ జనాభా

న్యూఢిల్లీ : ప్రపంచం మొత్తం మీద 144.17 కోట్ల జనాభాతో భారత్ మొదటి స్థానంలో ని లిచింది. 142.5 కోట్ల జనాభాతో చైనా రెండో స్థానంలో ఉందని యునైటెట్ నేషన్స్ పాప్యులేషన్ ఫండ్ (యుఎన్ఎఫ్‌పిఎ) నివేదిక వె ల్లడించింది. 'లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హ క్కుల్లో అసమానతల ముగింపు' అన్న శీర్షిక తో ఈ నివేదిక వెలువడింది. 77 ఏళ్లలో భార త దేశ జనాభా రెట్టింపు అయ్యే అవకాశం ఉందని ఈ నివేదిక అంచనా వేసింది. ఈ ని వేదిక ప్రకారం భారత దేశంలో మొత్తం జనా భాలో 24 శాతం మంది 14 ఏళ్ల లోపు వారు కాగా, 17 శాతం మంది 10 నుంచి 19 ఏళ్ల లోపు వారు. 26 శాతం మంది 10 నుంచి 24 ఏళ్ల లోపు వారుండగా, 15 నుంచి 64 ఏళ్ల లోపు వారు 68 శాతం వరకు ఉన్నారు.



65 ఏళ్లు అంతకు మించి వయసున్న వారు 7 శాతం వరకు ఉండగా, పురుషుల ఆయు ర్దాయం 71 ఏళ్లు, మహిళల ఆయుర్దా యం 74 ఏళ్ల వరకు ఉంటోందని ని వేదిక వివరించింది. లైం గి క, పునరుత్పత్తి ఆరో గ్యం లో గత 30 ఏళ్లలో పురోగతి ఉంటున్నప్ప టికీ, ప్రపంచం మొ త్తం మీ ద అట్టడుగు వర్గాల్లో చాలావరకు నిర్లక్ష్యం క నిపిస్తోంది. దేశంలో 2006 23 మధ్య కాలంలో బాల్యవివా హాల రేటు 23 శా తం వరకు ఉం డడం విశేషం. భారత దేశంలో ప్ర సూతి మరణాలు చాలావరకు తగ్గా యి. ప్రపంచం మొత్తం మీద ఈ మ రణాల్లో భారత్‌లో 8 శాతం వరకు ఉంటున్నాయి. ప్రసూతి సేవల్లో నాణ్యత పెరగడమే దీనికి కారణం.

## రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి : అమిత్ షా

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని అమేథి నుంచి రాహుల్ పోటీ చేయాలని కాంగ్రెస్ ఎంపీకి సవాల్ విసిరారు. అమేథి నుంచి రాహుల్ గాంధీ ఎందుకు బరిలోకి దిగలేదో ఓటర్లకు, మీడియాకు అర్థమైందని అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు లేకుంటే బీజేపీ 180 స్థానాలకు మించి గెలవదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేసిన ఆరోపణలను అమిత్ షా తోసిపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ ఈవీఎంలను నిందించడం పనిగా పెట్టుకుందని అమిత్ షా ఆరోపించారు. ఇవే ఈవీఎంలతో నే కాంగ్రెస్ తెలంగాణ, చత్తీస్‌ఘఢ్, రాజస్దాన్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిందని, వారు ఎన్నికల్లో ఓడిపోతే మాత్రం ఈవీఎంలను నిందిస్తారని అన్నారు. సందేశ్‌ఖాలి ఘటనతో టీఎంసీ హయాంలో మహిళలకు భద్రత లేదని తేటతెల్లమైందని మమతా బెనర్జీ సర్కార్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. చత్తీస్‌ఘఢ్‌లో 29



మంది నక్సలైట్ల మృతిని విపక్షం బూటకపు ఎన్‌కౌంటర్‌గా అభివర్ణించడాన్ని కేంద్ర మంత్రి తిప్పికొట్టారు. విపక్షం మతిస్థిమితం కోల్పోయిందని, మోదీ ప్రభుత్వం మరోసారి కొలువుతీరితే దేశం నుంచి రెండేండ్లలో నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపుతామని అమిత్ షా స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీకి దమ్ము లేదు: రాజ్ నాథ్ సింగ్

పఠనంథిట్ట(కేరళ):బిజెపి సీనియర్ నేత రాజ్ నాథ్ సింగ్ గురువారం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శించారు. 2019 లో అమేథి లోక్ సభ సీటును ఓడిపోయాక అక్కడి నుంచి పోటీచేయడానికి రాహుల్ గాంధీకి ధైర్యం లేకుండా పోయిందన్నారు. ఓటమిని చవిచూసిన రాహుల్ గాంధీ ఉత్తర్ ప్రదేశ్ నుంచి కేరళకు మైగ్రేట్ అయ్యారన్నారు. "ఏదిఏమైనప్పటికీ, వాయ్ నాడ్ ప్రజలు ఆయనను ఎంపీగా గెలిపించొద్దని నిర్ణయించుకున్నారని నేను విన్నాను" అని రాజ్ నాథ్ సింగ్ ఫఠనంథిట్ట లోక్ సభ నియోజకవర్గం ఎన్నికల సమావేశంలో అన్నారు.
ఆయన బిజెపి అభ్యర్థి అనిల్ కె. ఆంథోనికి మద్దతుగా ప్రచారం చేస్తూ ఈ విషయాలు తెలిపారు.

## సంపాదకీయం

# మితిమీరుతున్న ప్రలోభాలు...

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం కోసం రాజకీయ పార్టీలు అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటాయి. వాటిని అడ్డుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తూ ఉంటుంది. ఓటర్లకు నేరుగా నగదు పంపిణీ నుంచి మొదలుపెట్టి మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి వంటి విలువైన లోహాలు, ఖరీదైన బహుమతుల రూపంలో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది. దీన్ని అరికట్టేందుకు ఈసీ ప్రతి రాష్ట్రంలో జనరల్ అబ్జర్వర్లతో పాటు పోలీస్ అబ్జర్వర్లను పెట్టి, ప్రభుత్వ యంత్రాంగంతో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిరోజూ దేశంలో అనేక ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రూపంలో రికవరీ జరుగుతోంది. మార్చి 1 నుంచి ఇప్పటి వరకు లెక్కేస్తే మొత్తం రూ. 4,650 కోట్ల విలువైన రికవరీ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరుగుతోంది. పార్లమెంట్‌కు జరిగిన మొట్టమొదటి ఎన్నికల నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని అన్నికల్లో ఇది అత్యధిక మొత్తంగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులో నగదు రూపంలో రూ. 395.39 కోట్లు స్వాధీనం చేసుకోగా, బంగారం ? ఇతర విలువైన లోహాల రూపంలో రూ. 562.10 కోట్లు రికవరీ చేసినట్టు ఈసీ వెల్లడించింది. అలాగే మద్యం రూపంలో రూ. 489.31 కోట్లు విలువచేసే 3.58 కోట్ల లీటర్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. గంజాయి నుంచి మొదలుపెట్టి కొకైన్ వరకు వివిధ రూపాల్లో ఉన్న మాదకద్రవ్యాలను కూడా ఈసీ అధికారులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. మొత్తం జరిగిన రికవరీల్లో రూ. 2,068.85 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే.. రికవరీల్లో సింహభాగం (45% ) వాటా మాదకద్రవ్యాలదే అని అర్థమవుతోంది. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నామని వివరించింది.దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో అత్యధికంగా రాజస్థాన్ నుంచి రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకోగా, ఆ తర్వాతి స్థానంలో రూ. 605 కోట్లతో గుజరాత్ ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం కలిపి ఈసీ స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 3,475 కాగా, ఆ రికార్డును ఈసీ ఇప్పటికే అధిగమించి దూసుకెళ్తోంది. జూన్ 1తో ముగియనున్న 7 విడతల ఎన్నికల నాటికి ఈసీ ఇంకా ఎంత మొత్తంలో రికవరీ చేసుకుంటుంది అన్నది ఊహకే అందడం లేదు. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది.కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ దేశవ్యాప్తంగా తనిఖీలు, రికవరీల్లో కీలక పాత్ర పోషిస్తోంది. తద్వారా సమన్వయంతో ఎన్నికల అధికారులు, బృందాలు పనిచేయగల్గుతున్నాయి. ఈ సిస్టం పరిధిలో 6,398 వేర్వేరు విభాగాలకు చెందిన జిల్లా నోడల్ అధికారులు, 734 మంది రాష్ట్ర నోడల్ అధికారులు, 59,000 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు ఉన్నాయి.

ఈ సిస్టమ్‌ను ఉపయోగించడంపై నోడల్ ఆఫీసర్లకు ముందస్తుగా ఈసీ శిక్షణ ఇచ్చింది. దీన్ని 2023 నుంచే అమల్లోకి తీసుకురాగా.. ఆ ఏడాది జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రూ. 2014.26 కోట్ల మేర సొమ్ము, మద్యం తదితరాలను స్వాధీనం చేసుకోగలిగింది. ఈ క్రమంలో నగదు, బంగారం వంటి విలువైన లోహాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యాప్తు బృందాలు ఇన్‌కం ట్యాక్స్, రాష్ట్ర పోలీసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, పోస్టల్ శాఖ, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తుండగా, మద్యం అక్రమ రవాణాపై రాష్ట్ర పోలీసులు, ఆయా రాష్ట్రాల ఎక్సైజ్ విభాగం అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. ఇలా అనేక దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలను ఎన్నికల విధుల్లో వినియోగిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఏ అంశాన్నీ వదిలిపెట్టకుండా కఠినంగా నిఘా అమలు చేస్తున్నట్టు ఈసీ వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు నుంచీ ఈ రికవరీలు జరుగుతుండగా.. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ. 12,000 కోట్లు విలువైన నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ తెలిపింది.

# మొదటిరోజు ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు

## - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గౌతం

**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజిగిరి (గరుడ వార్త):** మేడ్చల్ మల్కాజిగిరి,- 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ లో భాగంగా గురువారం జిల్లాలో (8 )మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 1. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్, 2. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల జమున నామినేషన్, 3. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాలది పవన్ కుమార్ నామినేషన్ 4. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బేగరి లోకేష్ నామినేషన్ 5. అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం 6. ఇండిపెంట్ అభ్యర్థిగా చిలకా చంద్రశేఖర్ నామినేషన్, 7. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మలోటు శంకర్ నామినేషన్, 8. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, వెరసి మొత్తం 9 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.



# నామినేషన్‌కు భారీ ర్యాలీతో తరలివెళ్లిన ఈటెల



**శామీర్ పేట, (గరుడ వార్త):** మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ ర్యాలీతో వెళ్లి గురువారం నామినేషన్ వేశారు. రింగ్ రోడ్డు సమీపంలోని తన నివాసం నుంచి ఈటెల రాజేందర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తూ ఎంతో జోరుగా నామినేషన్ వేయడానికి కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. నాయకులు కార్యకర్తలు ఎంతో హుషారుగా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈటెల రాజేందర్ నివాసం నుంచి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఈ ర్యాలీని చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నామినేషన్ పూర్వం శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయంలో ఈటల రాజేందర్ సతీమణి ప్రత్యేక పూజలు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్ వేయబోయే ముందు శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయంలో ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈటెల జమున ఈటెల రాజేందర్ నామినేషన్ పత్రాలకు అమ్మవారు వద్ద పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఈటల రాజేందర్ నామినేషన్ సందర్భంగా ఆ పత్రాలను ఈటల జమున అమ్మవారి వద్ద పెట్టి విష్ణు పంతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుదర్శన్, మైసయ్య, పవన్ గౌడ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# తరతరాలుగా వస్తున్న ఆనవాయితీని అనుసరిస్తూ కన్నుల పండుగగా అలియాబాద్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం





**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఆనాటి నుండి వస్తున్న ఆనవాయితీని అనుసరిస్తూ అలియాబాద్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కన్నుల పండువగ శ్రీ సీతారాముల కళ్యాణం బుధవారం రాత్రి నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వీరభద్ర స్వామి ఆలయం నుంచి రామాలఈ యం వరకు, రామాలయం నుంచి వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులతో కోలాటం ఆడుతూ ఊరేగింపు నిర్వహించారు. భక్తులు మంగళహారతులు పట్టి పూజలు చేశారు. అనంతరం దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదానాలు చేపట్టారు. భక్తులు స్వామి వారి కళ్యాణం తిలకించి అన్న ప్రసాదం స్వీకరించారు.

# రామ నవమి ఘర్షణలు 'ప్రీప్లాన్డ్' : మమతా బెనర్జీ

కోల్ కతా: పశ్చిమ బెంగాల్ లోని ముర్షీదాబాద్ జిల్లాలో జరిగిన శ్రీరామ నవమి ఘర్షణలు బిజెపి రెచ్చగొట్టినవేనని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. పైగా ఆ ఘర్షణలు 'ప్రీప్లాన్' గా రూపొందించనవేనని ఆమె ఆరోపించారు. రాయ్ గంజ్ లోక్ సభ నియోజకవర్గంలో ఓ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆమె ఘర్షణలకు ముందు ఓ పోలీస్ ఆఫీసర్ ను కూడా తొలగించారని పేర్కొన్నారు. ముర్షీదాబాద్ లో బిజెపి గూండాలు పోలీసులను సైతం ఉతికిపారేశారని అన్నారు. ఇదిలావుండగా పశ్చిమ బెంగాల్ లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సువేందు అధికారి ఘర్షణలకు కారణం మమతా బెనర్జీయే అన్నారు. ముర్షీదాబాద్ లో గురువారం ఊరేగింపు జరుగుతుండగా ఘర్షణలను మమతా బెనర్జీయే ప్రోత్సహించారని పేర్కొన్నారు. మమతా బెనర్జీ రెచ్చగొట్టే ప్రసంగాలే ఘర్షణలకు కారణమని కూడా ఆయన ఆరోపించారు.

# సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు... మరోసారి వాయిదా

*న్యూఢిల్లీ: ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అయితే ఈ కేసులో తమ వాదన ఫైల్ చేసేందుకు తగిన సమయం కావాలని తెలంగాణ తరఫున న్యాయవాది కోరడంతో విచారణను ధర్మాసనం జూలై 24కు వాయిదా వేసింది. ఈ కేసులో చంద్రబాబును నిందితునిగా చేయాలని, దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని వైఎస్సార్ సిపి ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణా రెడ్డి రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. విచారణ నెలవుల తర్వాత జరపాలని చంద్రబాబు తరఫు న్యాయవాది కోరారు. అభియోగపత్రంలో చంద్రబాబు పేరును ఏసిబి 22 సార్లు ప్రస్తావించింది. అయినా చంద్రబాబు పేరును నిందితుడిగా తెలంగాణ ఏసిబి చేర్చకపోవడాన్ని ప్రశ్నిస్తూ ఎంఎల్ఏ ఆర్కే పిటిషన్ దాఖలు*



*చేశారు. 2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ఎర చూపేందుకు, ఎంఎల్ఏలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు యత్నించారని అభియోగం. ఈ వ్యవహారాన్ని తెలంగాణ ఏసిబి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. కేసు విచారణ అనంతరం ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, రేవంత్ రెడ్డి మరోసారి కుమ్మక్కయారని మండిపడ్డారు. కేసును వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరిందని, అయితే ఇదే చివరి అవకాశం అని, మళ్ళీ వాయిదాలు ఇచ్చేది లేదంటూ సుప్రీంకోరుట జూలై 24కు కేసును వాయిదా వేసిందని వెల్లడించారు. నాడు ఒక ఓటుకు ఐదు కోట్ల రూపాయాలకు బేరమాడిని ఆడియో బయటపడింది, రూ. 50 లక్షలు ఇస్తూ రేవంత్ రెడ్డి పట్టుబడడం బట్టబయలయింది. ఈ కేసు ముందుకు పోకపోవడానికి కారణం వ్యవస్థను మేనేజ్ చేయడమనని రామకృష్ణా రెడ్డి ఆరోపించారు.*

# నేడే కామద ఏకాదశి!

ఈ సంవత్సరం ఏప్రిల్ 19న వచ్చే ఏకాదశిని... కామద ఏకాదశి అని, దమన ఏకాదశి అని జరుపుకోనున్నారు. ఇది చైత్ర మాసం శుక్ల పక్షం రోజున వస్తోంది. ఈ రోజున ఉదయాన్నే స్నానమాచరించి పరిశుభ్రమైన దుస్తులు ధరించి లక్ష్మీనారాయణులను పూజించాలి. వ్రతం ఆచరించడం వల్ల సకల దుఃఖాలు నశించి సుఖసంతోషాలు కలుగుతాయని ప్రతీతి. ఈ ఏడాది కామద ఏకాదశి ఏప్రిల్ 19న జరుపుకుంటారు. ఏకాదశి తిథి ఏప్రిల్ 18న సాయంత్రం 5.31 గంటలకు ప్రారంభమై, ఏప్రిల్ 19 రాత్రి 8.04 గంటల వరకు కొనసాగుతుంది. ఉదయ తిథి ప్రకారం 19 వ తేదిన వ్రతం ఆచరించాల్సి ఉంటుంది. 20 ఏప్రిల్ రోజున ఉదయం 05.50 నుంచి 08.26 మధ్య వ్రతాన్ని ముగించాలి. ఈ రోజున పితృ దేవతలకు నైవేద్యం, కోరికలు ఈడేరేందుకు, ఆర్థిక లాభం నెరవేరేందుకు వేర్వేరు రీతుల ఆరాధనలు చేయడం జరుగుతుంది. నియమనిబంధనలు తెలుసుకుని వాటిని ఆచరించాలి. మనం తెలియక చేసే పాపాలన్నీ ఈ ఒక్క ఏకాదశి రోజు మనం ఆచరించే వ్రతం, ఉపవాసం వలన పోతాయని పురాణాలు చెబుతున్నాయి. కామద ఏకాదశికి సంబంధించిన పురాణ కథ ఒకటి ఉంది. వరహ పురాణం ప్రకారం శ్రీ కృష్ణ పరమాత్ముడు యుధిష్టరునికి కామద ఏకాదశి మహత్యం విశిష్టతను వివరించాడు. వశిష్ట మహాముని, దిలీప రాజుకి ఏకాదశి వ్రత కథను వివరించాడు. ఆ పురాణ కథ ప్రకారం... పూర్వం భోగిపూర్ అనే రాజ్యాన్ని పుండరీకుడనే రాజు పాలిస్తుండే వాడు. ఆయన సభలో గంధర్వులు, కిన్నెరులు, కింపురుషులు, అప్సరసలు నృత్య గానాలతో అలరించేవారు. కాగా ఒక రోజున సభలో లలిత్ అనే గంధర్వుడు సభలో గానాలాపన చేశాడు. అయితే ఆ సమయంలో అతడికి తన భార్య లలిత గుర్తుకొస్తుంది. దాంతో అతడి స్వరం, తాళం పట్టు తప్పుతాయి. దీనిని కర్కటకుడు అనే సర్పరాజు గ్రహించి విషయాన్ని రాజుకు తెలుపుతాడు. రాజు ఆగ్రహించిన అతడి అందం, సృజానాత్మకత, కళ నాశనమై పోవాలని, రాక్షసుడయిపొమ్మని శపిస్తాడు. చూస్తుండగానే ఆ గంధర్వుడు భయంకర రూపంలోకి మారిపోతాడు. అతడి భార్య దు:ఖించి



భర్తను తీసుకుని అడవుల్లోకి వెళ్లిపోతుంది. వింద్యాచల అడవులలో వారికి శ్రింగి ఆశ్రమం కనిపిస్తుంది. అక్కడికి వెళ్లి లలితుడి భార్య లలిత శ్రింగి మహార్షితో జరిగిన కథ వివరిస్తుంది. పరిష్కార మార్గం చూపమని కోరుతుంది. దాంతో శ్రింగి మహార్షి ఆమెకు కామద ఏకాదశి మహాత్యాన్ని గురించి వివరిస్తాడు. ఆ కథ విన్న గంధర్వుడి భార్య భక్తిశ్రద్ధలతో ఉపవాసం, వ్రతం ఆచరించి వాసుదేవ భగవానుని వేడుకుంటుంది. ఆ తర్వాత ప్రక్కనే ఉన్న భర్తను చూడగా అతడి పూర్వ రూపం తిరిగొస్తుంది. చివరకు వారు మోక్షం పొందుతారు.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి నారా భువనేశ్వరి



**విజయవాడ:** నారా భువనేశ్వరి అంటే.. ఎన్టీఆర్ కుమార్తె కంటే చంద్రబాబునాయుడు సతీమణిగానే ఎక్కువ పరిచయం. దశాబ్దాల పాటు అందరికీ తెలిసినప్పటికీ ఆమె బహిరంగంగా మాట్లాడింది చాలా తక్కువ. చంద్రబాబు రాజకీయాల్లో ఉంటే... భువనేశ్వరి హెరిటేజ్ కంపెనీని వృద్ధిలోకి తీసుకు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బాధ్యతలు చూసుకున్నారు. అంతే కానీ ఎప్పుడూ రాజకీయాల జోలికి రాలేదు. కానీ చంద్రబాబునాయుడ్ని స్కిల్ కేసులో అరెస్ట్ చేసిన తర్వాత ఆమె తెర ముందుకు వచ్చారు. చంద్రబాబు అరెస్టు కారణంగా మనస్థాపానికి గురైన మరణించిన కుటుంబాలను పరామర్శించి .. ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర వ్యాప్త టూర్ నిర్వహించారు. నిజం గెలవాలి పేరుతో నిర్వహించిన యాత్ర ఆమెలో రాజకీయ కోణాన్ని ఆవిష్కరించింది. ఎన్టీఆర్ కుమార్తె , చంద్రబాబునాయుడు సతీమణి అయినప్పటికీ రాజకీయాల జోలికి ఎప్పుడూ రాలేదు. కనీసం పార్టీ కోసం ప్రచారం కూడా ఎప్పుడూ చేయలేదు. చివరికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహించే కుప్పం నియోజకవర్గంలోనూ ఆమె పర్యటించి రాజకీయం చేసిన సందర్భాలు తక్కువే. పూర్తిగా వ్యాపార వ్యవహారాలకే పరిమితమయ్యారు. భవిష్యత్ లో కూడా ఆమె రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ అనుకోలేదు. నారా లోకేష్ ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ.. తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక భువనేశ్వరి రాజకీయాల్లోకి రాననుకున్నారు. కానీ చంద్రబాబు అరెస్ట్ ఒక్క సారిగా రాజకీయ పరిణామాల్ని మార్చేసింది. ఆమె ప్రజల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడే నిజం గెలవాలి యాత్రను ప్రారంభించారు. మొదట చిత్తూరు జిల్లాలో తర్వాత ఉత్తరాంధ్రలో పర్యటించారు. ఉత్తరాంధ్రలో పర్యటన ప్రారంభించినప్పుడే చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో యాత్ర తాత్కలికంగా నిలిపివేశారు. కాస్త విరామం తర్వాత అన్ని జిల్లాలు పర్యటించారు. ఆమె చేసింది రాజకీయ పర్యటనలు కాదు..కానీ అక్కడి ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగాలు సంపూర్ణ అవగాహనతో .. స్పష్టతతో ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రాజకీయాలపై ఇంత అవగాహన ఉండి .. ఎన్టీఆర్ కుమార్తెగా ఉండి.. ప్రత్యక్ష రాజకీయాల్లో జోక్యం చేసుకోకపోవడం ఏమిటని అనుకున్నారు. ఇంట్లో అందరూ రాజకీయాలు చేయడం ఎందుకని ఆమె రాజకీయాల జోలికి రాలేదమో కానీ.. ఇప్పుడు నారా బ్రహ్మణి హెరిటేజ్ బాధ్యతల్ని పూర్తి స్థాయిలో తీసుకున్నారు. ఆ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా కాస్త తీరికగా ఉన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు అరెస్టు రాజకీయంగా తన ప్రభావాన్ని చూపించాడనికి ఉపయోగపడింది. రాష్ట్ర వ్యాప్త పర్యటన తర్వాత నారా భువనేశ్వరి కూడా ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. నిజం గెలవాలి యాత్రతో వచ్చిన కాన్ఫిడెన్స్ తో .. మరో యాత్ర చేసేందుకు నారా భువనేశ్వరి సిద్ధమవుతున్నారు. మహిళల్ని ఆకట్టుకునే అవకాశాలు ఉండటంతో తెలుదేశం పార్టీ నాయకత్వం కూడా నారా భువనేశ్వరిని ఎన్నికల ప్రచారం దిశగా ప్రోత్సహిస్తున్నారు. త్వరలో చంద్రబాబు, లోకేష్‌లతో పాటు నారా భువనేశ్వరి కూడా రాజకీయ ప్రచార సభల్లో ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి ఇలా ప్రచారం చేసే నేతలు ఎక్కువగా ఉన్నట్లు అవుతుంది. క్రౌడ్ పుల్లర్స్ గా ఇప్పటికే చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ వంటి వారు ఉన్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా వస్తే మహిళా కోటాలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా ఎన్టీఆర్ కుమార్తె లేదా చంద్రబాబునాయుడు సతీమణి హోదాలో రాజకీయాల్లోకి వస్తే అంత ఇంపాక్ట్ ఉండదు. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన తర్వాత రాజకీయ ఆరంగేట్రం చేస్తే.. ఆ ఎఫెక్ట్ బాగా ఉంటుంది. ఇప్పటికిప్పుడు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేకపోయినా.. భవిష్యత్ లో ఎప్పుడు ఎలాంటి అవసరం వస్తుందో చెప్పలేం. భువనేశ్వరికి కూడా రాజకీయంగా ప్రజల్ని ఆకట్టుకునే ప్రసంగ శైలి.. ఉందని స్పష్టమైన తర్వాత ఆమె సేవల్ని టీడీపీ వినియోగించుకోకుండా ఉండదు. ప్రజాప్రతినిధిగా ఎన్టీఆర్ బిడ్డగా ప్రజల మన్ననల్ని ఆమె పొందుతారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. భువనేశ్వరి సోదరి పురందేశ్వరి ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కీలకమైన స్థానంలో ఉన్నారు. ప్రతిభావంతురాలైన రాజకీయ నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# జనసేనాని ఎందుకిలా...

**విజయవాడ:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు జనసైనికుల నుంచి సూటి ఎదురవుతున్న ప్రశ్న ఇది. ఒకవైపు తాను జూన్ 4వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తానని, ముఖ్యమంత్రిగా తొలిసంతకాన్ని వాలంటీర్ల వ్యవస్థను తిరిగి పునరుద్ధరించే ఫైలుపై పెడతానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తాను జూన్ 4వ తేదీన నాలుగువేల రూపాయల పింఛను పై సంతకం చేస్తానని, వాటిని ఇంటి వద్దకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో జనసైనికులు ఆశించినట్లు .. తొలి సంతకం మాట పవన్ నోటి నుంచి వినిపించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. కేవలం బీఫారాలపై తొలి సంతకాలకే పరిమితయ్యేటట్లు కనిపిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి ఆంధ్రప్రదేశ్ లో కూటమి ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ అరవైకి పాగా స్థానాలను తీసుకుంటుందని భావించారు. అదే సమయంలో తనకంటూ ఒక వ్యూహమందని కూడా పవన్ చెబుతూ వస్తుండటంతో సీట్ల విషయంలో పవన్ తగ్గడని అందరూ భావించారు. ఫిఫ్టీ ఫిఫ్టీ గా ముఖ్యమంత్రి పదవిని అయినా పంచుకుంటారని పార్టీ నేతల నుంచి అభిమానుల వరకూ ఆశించారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన అవసరానికి పొత్తు కుదుర్చుకోవడంతో జనసేనాని ఈసారి గట్టిగానే సీట్లను కోరతారని అనుకున్నారు. కానీ ఏమయిందో ఏమో.. తెలియదు కానీ.. మొదట 24.. ఆ తర్వాత 21.. స్థానాలకు జనసేన పోటీ చేసే స్థానాలు పడిపోయాయిఆ స్థానాల్లో కూడా అసలు సిసలైన జనసేన నేతలకు సీట్లు దక్కలేదు. టీడీపీ, వైసీపీ నుంచి వచ్చిన వారికే సీట్లు కేటాయించడంతో జనసైనికుల్లో ఒకరకమైన నిర్లిప్తత ఏర్పడింది.

# దక్షిణాదికి పొంచి ఉన్న ప్రమాదం.....!



దేశంలోని ఉత్తర–దక్షిణ తేడాలు అందరికీ తెలిసినవే. భాష, సంస్కృతుల్లో ఇవి కొట్టొచ్చినట్లు కనపడతాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడి రాకపోకలు పెరిగిన తర్వాత అవి ఇంకా బాగా తెలిసొచ్చాయి. ఈ తేడాలు ఆధారంగానే ద్రవిడవాదం తలెత్తింది. భాషల తులనాత్మక పరిశీలనను దేశ చరిత్రలో కీలక ఘట్టంగా చెప్పుకోవాలి. ఉత్తర, దక్షిణ భాషల విభిన్నత అప్పుడే బాగా తెలిసింది. ఈ రెండిటి పుట్టుక వేరనీ అప్పుడే స్పష్టమైంది. సంప్రదాయ పండితుల ఆలోచనలు వీటికి పూర్తి విరుద్ధంగా ఉండేవి. భాషలన్నీ సంస్కృతం నుంచే వచ్చాయని గట్టిగా నమ్మేవారు. సంస్కృత సంప్రదాయాలు, ఆలోచనల ప్రభావం శతాబ్దాలపాటు బలంగా కొనసాగింది. అందుకే దక్షిణాది భాషలకు సొంత మూలాలు ఉన్నాయన్న భావన సంప్రదాయ పండితులకు తట్టలేదు. తట్టినా సంస్కృతాన్ని దైవభాషగా భావించటం వల్ల దాన్ని పట్టించుకోలేదు. భాషల పరిశీలన వల్ల మరో సంగతి వెల్లడైంది. సంస్కృతానికి కొన్ని యూరోపు భాషలకున్న బంధం బయటపడింది. ఆ బంధం ఇతర విషయాల పరిశోధనకు దారి తీసింది. ఆర్యుల స్థానికత గుట్టును తెలిపింది. వారి వలసల చరిత్ర వెలుగులోకి వచ్చింది.. భారత్‌కు వారెప్పుడు తరలి వచ్చారో స్థూలంగా వెల్లడైంది. ఇవన్నీ ఇప్పుడు అందరికీ తెలిసిన సాధారణ విషయాలు. కానీ ఆర్యులరాక ఒకప్పుడు ఎన్నో సంచలనాలకు కారణమైంది. 100%–%150 ఏళ్ల క్రితం అది సృష్టించిన ప్రభావం ప్రగాఢమైంది. చరిత్ర పరిశోధనలో తేలిన ప్రతి ఘట్టాన్నీ సమకాలీన అవసరాల కోసం వాడుకోవటం అన్నిచోట్లా జరిగింది. దక్షిణాదిన పలురంగాల్లో ఆనాడు నెలకొన్న బ్రాహ్మణ ఆధిక్యతపై ఆగ్రహంగా ఉన్న వర్గాలకు ఆర్యవలస సిద్ధాంతం అలాగే ఉపకరించింది. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సమర్థించటానికి కావాల్సిన సిద్ధాంతాలు సంస్కృతంలో పుష్కలంగా ఉన్నాయి. దాన్ని వ్యతిరేకించే వర్గాలకు బలమైన సిద్ధాంతం ఒకటి కావాలి. ఎక్కడ నుంచో వచ్చిన ఆర్యులు ఉత్తరాదిలో ఒకనాడు ఉండే ద్రవిడులను తరిమేశారనే సిద్ధాంతం అట్లా బ్రాహ్మణ ఆధిక్యతను ఎదుర్కొనే సాధనంగా పరిణమించింది.

ఆ తర్వాత ద్రవిడ దృక్కోణం నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. మూలవాసులనూ, ద్రవిడులనూ, వాళ్ల సంస్కృతులనూ, భాషలనూ ఆర్యులు అణచివేశారనే భావనే ఇందులో ప్రధానమైంది. ఈ అణచివేతల్లో నిజనిజాలెంత ఉన్నా ఒకటి మాత్రం చారిత్రక వాస్తవం. ఆర్యుల వలసలపై చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం ఉంది. హిందూత్వవాదులు మాత్రం దీన్ని అంగీకరించరు. విదేశీగడ్డ నుంచి వచ్చిన వారివల్లే వేద సమాజం ఏర్పడిందని అంగీకరిస్తే హిందూమత స్వదేశీయతకు అర్థం లేకుండా పోతుంది. ఆర్యుల వలసలపై అంగీకారమున్నా ద్రవిడులను దక్షిణాదికి నెట్టివేశారనే ప్రతిపాదనను చరిత్రకారులు ఇప్పుడు అంగీకరించటం లేదు. ఆర్య%–%ద్రవిడ వైషమ్య దృష్టి నుంచి గతాన్ని చూడటమూ తగ్గిపోయింది. కానీ వందేళ్ల కిందట ఈ దృష్టితోనే దక్షిణాదిలో ఆత్మగౌరవ ఉద్యమాలు ఊపిరులు పోసుకున్నాయి. జ్యోతిరావు పూలే, రామస్వామి నాయకర్ సిద్ధాంతాలు అలా మొగ్గతొడిగినవే. వీటిని కాసేపు పక్కనపెట్టి సమకాలీన చిత్రాన్ని చూద్దాం. ఒకనాటి ఆర్య%–%ద్రవిడ వివాదంతో సంబంధం లేకుండా ఉత్తరాది%–%దక్షిణాది మధ్య ఇప్పుడు కొత్త విభజనలు పొడచూపుతున్నాయా? అని ప్రశ్నించుకుంటే అవుననే జవాబు చెప్పాలి. అభివృద్ధిపరంగా రాష్ట్రాల మధ్యన తలెత్తిన వ్యత్యాసాలు, కేంద్ర ప్రభుత్వం చేతిలో విపరీత అధికారాల కేంద్రీకరణ, ఉత్తరాదిని దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్న విధానాలను దక్షిణాదిపై బలవంతంగా రుద్దటం, దక్షిణాది నుంచి ఉత్తరాదికి భారీగా ఆదాయం తరలి వెళ్లటం, లోక్‌సభలో దక్షిణాది సీట్లు తగ్గిపోయే ప్రమాదం పొంచి ఉండటం లాంటి అంశాలు ప్రధానంగా వీటికి దోహదం చేస్తున్నాయి. ‘సౌత్ వర్సస్ నార్త్: ఇండియాస్ గ్రేట్ డివైడ్’ పేరుతో ఆర్.ఎస్. నీలకంఠన్ రాసిన పుస్తకం కూడా అదే కోవలోది.విద్య, ఆరోగ్యాల్లో దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాదితో పోల్చితే పురోగతిని సాధించాయి. ఈ ప్రగతి జనాభా పెరుగుదలను బాగా ప్రభావితం చేసింది. చదువుకున్న మహిళలకు పుట్టే పిల్లల సంఖ్య తక్కువ. కుటుంబ నియంత్రణ పాటింపు ఎక్కువ. సంతాన సాఫల్య రేటూ బాగా తగ్గింది. మరణాల రేటు దిగువకు జననాల రేటు పడిపోతోంది. వృద్ధుల సంఖ్య దక్షిణాదిన పెరుగుతోంది. శిశు మరణాల్లో దక్షిణాది–ఉత్తరాది మధ్య తేడాలు బాగా పెరిగాయి. కాన్పు సమయంలో మరణించే తల్లుల సంఖ్యలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఆరోగ్యానికి సంబంధించిన ఏ సూచీలోనైనా ఉత్తరాదిన వెనుకబాటే కన్పిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్య, డాక్టర్ల అందుబాటు, టీకాల కార్యక్రమం, అంగన్‌వాడీల్లో సౌకర్యాలు.. ఇలా దేన్ని పరిగణనలోకి తీసుకున్నా ఇదే పరిస్థితి. వీటిని పరిగణించకుండా ఉత్తరాదిని దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఆరోగ్యరంగంపై విధానాలను రూపొందిస్తోంది. నేషనల్ హెల్త్ మిషన్‌లో నిర్దేశించిన లక్ష్యాల్లో చాలా వాటిని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడో దాటేశాయి. కేరళ, తమిళనాడులు సొంత విధానాలతో ఆరోగ్యరంగంలో సాధించిన ప్రగతిని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ప్రోత్సహించాల్సిన కేంద్రం చాలా విషయాలను ఏకపక్షంగా తన చేతుల్లోకి తీసుకుంటోంది. విద్య, వైద్యం అనేవి రాష్ట్ర ప్రభుత్వాలు చూడాల్సిన విషయాలు. స్థానిక అవసరాలకు అనుగుణంగా వైద్యులను తయారుచేసుకునే బాధ్యత కూడా రాష్ట్రాలపైనే ఉంటుంది. నీట్ లాంటి పరీక్షల వల్ల రాష్ట్రాలు అయిష్టంగా వైద్య సీట్లను వదులుకోవాల్సి వస్తోంది. వైద్యరంగంలోనే గాక ఇతర వాటిల్లోనూ దేశమంతటికి ఏకరీతిగా వర్తింపచేసే విధానాల వల్ల చెడే ఎక్కువ జరుగుతోందని నీలకంఠన్ గణాంకాల ఆధారంగా వివరించారు. ఉన్నత విద్యలోకి యువతీయువకులు ప్రవేశించటంలో కూడా ఉత్తర–దక్షిణాల మధ్య తేడా ఉంది. జాతీయ సగటు 26 శాతాన్ని మించి తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలు ముందుకు వెళుతున్నాయి. ఆ సగటుకు ఉత్తరాది రాష్ట్రాలు ఇంకా దూరంగానే ఉన్నాయి. పాఠశాల స్థాయిల్లో చదువుమానే పిల్లలు ఉత్తరాదిలో ఎక్కువ. ఇలాంటి విభిన్న పరిస్థితులను అన్ని స్థాయిల్లోనూ కనపడతాయి. వీటిని పట్టించుకోకుండా జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్త అర్హత పరీక్షలు, బోధనా మాధ్యమంపై ఆదేశికాలు వెలువడుతున్నాయి. ఏదో రూపంలో హిందీని తప్పనిసరిగా నేర్పించే ప్రయత్నాలు మొదలయ్యాయి. అనేక కారణాల వల్ల దక్షిణాదిన ఇంగ్లిషు బోధనా మాధ్యమం బాగా ప్రాచుర్యం పొందింది. ఆ మాధ్యమంలో ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న పిల్లల సంఖ్య దక్షిణాదిలో గణనీయంగా పెరుగుతోంది. కర్ణాటకలో 53శాతం, తమిళనాడులో 91శాతం, కేరళలో 81శాతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 80 శాతం పిల్లలు ఇలా చదువుతున్నవారే ఉన్నారు. వ్యవసాయం నుంచి వస్తుతయారీ, సేవల రంగంలోకి అడుగు పెట్టటంలో కూడా దక్షిణాదిలో వేగం పుంజుకుంటోంది. గ్రామీణ కుటుంబాల్లో సైతం వ్యవసాయం మీద ఆధారపడటం తగ్గుతోంది. కర్ణాటకలో గ్రామీణ ప్రాంతంలో 55శాతం, తెలంగాణలో 52శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 42శాతం, తమిళనాడులో 35శాతం, కేరళలో 27శాతం కుటుంబాలు గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడగా.. రాజస్థాన్‌లో 78శాతం, యూపీలో 75 శాతం, మధ్యప్రదేశ్‌లో 71శాతం, ఛత్తీస్‌ఘడ్‌లో 68శాతం కుటుంబాలు దానిపై జీవిస్తున్నాయి. ఇక పట్టణాల్లో జీవించే వారి సంఖ్య కూడా దక్షిణాదిలో బాగా పెరుగుతోంది. తమిళనాడులో 48శాతం, కేరళలో 48శాతం, కర్ణాటకలో 39శాతం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 33శాతం (2011 జనాభా లెక్కల ప్రకారం) మంది పట్టణాల్లో జీవిస్తున్నారు. మహారాష్ట్ర, గుజరాత్‌లు మాత్రమే తమిళనాడు, కేరళకు దగ్గర్లో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో 22శాతం, బిహార్‌లో 11శాతం, రాజస్థాన్‌లో 25శాతం మధ్యప్రదేశ్‌లో 28శాతం, హిమాచల్‌లో 10శాతం మంది మాత్రమే పట్టణాల్లో జీవిస్తున్నారు. మహిళా శ్రామికుల వాటా కూడా దక్షిణాదిన ఎక్కువ. 1971 నుంచి 2011 వరకూ జనాభా లెక్కలను తీసుకుంటే ఉత్తరాది–దక్షిణాదిల మధ్య పెరుగుదలల్లో తేడాలు స్పష్టంగా కనపడతాయి. నాలుగు దశాబ్దాల్లో రాజస్థాన్‌లో జనాభా 166 శాతం పెరిగింది. అది కేరళలో 56 శాతం మాత్రమే. బిహార్‌లో 146శాతం పెరిగితే తమిళనాడులో అది 75 శాతమే. జనాభాను తగ్గించుకున్న రాష్ట్రాలకు ఏదోవిధంగా కేంద్రం నుంచి వచ్చే ఆదాయంలో గండి పడటం, 2026లో చేపట్టనున్న నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణలో లోక్‌సభ సీట్లు తగ్గే ప్రమాదం పొంచి ఉండటం.. దక్షిణాది ముందు ప్రస్తుతం పెనుసవాళ్లుగా మారాయి. దక్షిణాది నుంచి పన్నుల రూపంలో తీసుకునేది ఎంత? ఇచ్చేది ఎంత? అనే ప్రశ్నలు అయిదారేళ్లగా గట్టిగానే వినిపిస్తున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు వందలసార్లు గణాంకాల ఆధారంగా ఈ విషయంపై విమర్శలు గుప్పించారు. తమిళనాడులోనూ అదే జరుగుతోంది. ఒక ఓటుకు ఒక విలువ అన్నది ప్రజాస్వామ్యంలో కీలకం. మనకు 15లక్షల ఓటర్లు ఉన్న నియోజకవర్గాలూ ఉన్నాయి. 30 లక్షల ఓటర్లున్నవీ ఉన్నాయి. దీంతో ఒక ఓటుకు ఒకే విలువ అనేదానికి అర్థం లేకుండా పోతుంది. కొత్తగా చేపట్టే జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనివార్యం. దాన్ని ఆపలేం. లోక్‌సభ సీట్లు తగ్గితే బలహీనమయ్యే పరిస్థితి దక్షిణాదికి రాకుండా ఉండాలంటే కేంద్రం చేతిలోని అధికారాలను గణనీయంగా తగ్గించటమే మార్గం.

# రెచ్చిపోతున్న వడ్డీ మాఫియా.....

## ప్రభుత్వ ఉద్యోగులే పెట్టుబడిదారులు...!

సిద్దిపేట: ‘సిద్దిపేటకు చెందిన శ్రీనివాసకు అత్యవసరంగా లక్ష రూపాయలు కావాల్సి వచ్చింది. ఒక మిత్రుడి సలహాతో ఫైనాన్స్ నిర్వాహకుడిని కలిశాడు. ఇద్దరి పూచీకత్తు సంతకాలు, బ్లాంక్ చెక్కులు సమర్పిస్తే రూ.లక్ష ఇస్తానని అంగీకరించాడు. వడ్డీ మాత్రం 5 శాతం అని కండీషన్ పెట్టాడు. నెలకు సంబంధించిన వడ్డీ రూ.5వేలతోపాటు పేపర్ ఛార్జీలు రూ.వెయ్యి ముందే కట్ చేసుకుని రూ.94వేలు ఇచ్చాడు.’ ‘హుస్నాబాద్‌లో నివాసముంటున్న ఓ వ్యక్తికి తన కూతురి పెళ్లి కోసం రూ.10లక్షల అవసరం ఉండగా రూ.25 లక్షల విలువైన ఇంటి స్థలాన్ని ఓ ఫైనాన్స్ సంస్థ నిర్వాహకుడి పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. రూ.10లక్షలకు 3శాతం చొప్పున ప్రతీనెలా వడ్డీ ఇవ్వాలని, లేకుంటే స్థలం తనకే చెందుతుందని సదరు నిర్వాహకుడు నిబంధన పెట్టాడు. విలువైన స్థలాన్ని తక్కువ ధరకు విక్రయించడం కంటే తనఖా కింద రిజిస్ట్రేషన్ చేసి నెమ్మదిగా అప్పు తీర్చవచ్చని ఆ వ్యక్తి ఒప్పుకున్నాడు. ప్రతీనెల రూ.30వేల వడ్డీ చెల్లించడానికి ఇంకా అప్పులు చేయాల్సిన పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు.’ జిల్లాలో అక్రమంగా నడుస్తున్న వడ్డీ వ్యాపార దందాలకు పై సంఘటనలు అద్దం పడుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో నగదుకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ఫైనాన్స్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డబ్బు అవసరం ఉన్నవారి నడ్డి విరిచేలా వడ్డీ మీద వడ్డీ వసూలు చేస్తున్నారు. తాజాగా ఏకకాలంలో జిల్లావ్యాప్తంగా చేసిన దాడుల్లో అనేక వాస్తవాలు వెలుగులోకి రావడమే ఇందుకు నిదర్శనం. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నెలవారీ చిట్టీలను నిర్వహించడం బహిరంగ



రహస్యమే. కొంతమంది రియల్ ఎస్టేట్ రంగంలోనూ పేరుగాంచారు. ఇంకొందరు ఉద్యోగులైతే తమ ప్రభుత్వ కొలువులను సైతం పక్కనబెట్టి రియల్ దందాతోపాటు ఫైనాన్స్ వ్యాపారాల్లోనూ మునిగి తేలుతున్నారు. రూ.లక్షల్లో వేతనాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగి అనే నమ్మకాన్ని ప్రజల్లో రంగరించడమే వీరికి ప్రధాన పెట్టుబడి. అందుకే ఇతర వ్యాపారస్తుల కంటే ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా వచ్చిన ఆఫర్లకే క్రయవిక్రయదారులు మొగ్గు చూపిస్తుంటారు. భూదందాలకు అన్ని సమయాల్లోనూ నగదు అందుబాటులో ఉండాలి. అందుకే ఫైనాన్స్ సంస్థల్లోనూ స్లీపింగ్ పార్ట్‌నర్‌లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న పలు రికార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉన్నట్లుగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఇందులో ఉపాధ్యాయులే ఎక్కువ మంది ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. గతంలోనూ ఉపాధ్యాయుల దందాలపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

# పారిశ్రామిక మద్యంపై నియంత్రణ కేంద్రానిదే......



న్యూఢిల్లీ: పారిశ్రామిక మద్యంపై నియంత్రణాధికారం కేంద్ర ప్రభుత్వానిదేనని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మంగళవారం స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల రీత్యా సంపూర్ణ అధికారం అంశాన్ని పారిశ్రామిక (అభివృద్ధి, నియంత్రణ) చట్టం-1951 ద్వారా పొందుపరిచారని వివరించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తరఫున మెహతా వాదనలు వినిపించారు. దేశం మొత్తంపై ప్రభావం చూపే ముఖ్యమైన పరిశ్రమలను కేంద్రం నియంత్రణలోనే ఉంచాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కరోనా సమయంలో శానిటైజర్ల ఉత్పత్తికి అవసరమైన ఇథనాల్‌ను నిర్ణీత ధరకే అందుబాటులో ఉంచేలా కేంద్రం తనకున్న నియంత్రణ అధికారాన్ని వినియోగించుకునే పరిశ్రమలను ఆదేశించిందని గుర్తు చేశారు. అవసరమైతే పరిశ్రమల్లో తయారయ్యే ఇథనాల్ అంతటినీ ఇందుకు కేటాయించేలా కేంద్రం చేయగలదన్నారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమైన పరిశ్రమలు ఎల్లప్పుడూ కేంద్రం నియంత్రణలోనే ఉండాలన్నారు. పారిశ్రామిక మద్యం ప్రజలు నేరుగా సేవించేందుకు ఉపయోగపడదని తెలిపారు. మత్తుకలిగించే సాధారణ మద్యం తయారీ, రవాణా, కొనుగోలు, యాజమాన్యపరమైన అధికారాలు రాజ్యాంగంలోని ఏడో షెడ్యూలు 8వ ప్రవేశికలోని రాష్ట్రాల జాబితాలో చేర్చారు.

# కోర్టులో కునుకు తీసిన ట్రంప్..?



అమెరికా ఎన్నికల బరిలో ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్‌కు గట్టి పోటీ ఇస్తున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోర్టు కేసులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తప్పుడు పత్రాలతో బ్యాంకులను మోసం చేసి రుణాలు పొందారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన న్యూయార్క్ న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. దీనిపై విచారణ జరుగుతున్న సమయంలో ట్రంప్ నిద్రలోకి జారుకున్నారని కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. విచారణ సమయంలో కుర్చీలో చేతులు కట్టుకుని కూర్చున్న ట్రంప్.. మెల్లగా తన కళ్లు మూస్తూ మధ్యలో ఆవలించారని పేర్కొన్నాయి. నిద్రను నియంత్రించేందుకు ఆయన ప్రయత్నించారని తెలిపాయి. విచారణ వేళ కోర్టు గదిలో కూర్చునేందుకు అనుమతి తీసుకున్న కొందరు జర్నలిస్టులు ఇదంతా గమనించారు. గతంలోనూ ఆయన నిద్రపోతున్నట్లు అనిపించిన దాఖలాలు ఉన్నాయి. ఈసారి మాత్రం ట్రంప్ న్యాయవాది అప్రమత్తం చేసే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని ఆయన అంతగా పట్టించుకోలేదని తెలుస్తోంది. నిద్ర కమ్ముకురావడంతో కాసేపు తన తలను కిందకు దించినట్లు పేర్కొన్నాయి. అయితే, కోర్టు రూమ్‌లో ట్రంప్‌పై వచ్చిన ఆరోపణలను ఆయన బృందం ఖండించింది. ఆయన అలా చేయలేదని వివరణ ఇచ్చింది. మీడియా చేస్తున్న ప్రచారం అసత్యమని కొట్టిపారేసింది. కొందరు నెటిజన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో కామెంట్లు పోస్టు చేశారు.

# భారత ఎన్నికలను గమనిస్తున్నాం...!



భారత్‌లో జరగనున్న ప్రపంచంలోని అతిపెద్ద ఎన్నికలను జర్మనీ ఆసక్తిగా గమనిస్తోందని ఆ దేశ రాయబారి ఫిలిప్ అకెర్‌మాన్ అన్నారు. ఈ ప్రక్రియను తాము గౌరవిస్తామని తెలిపారు.ఎన్నికల్లో ఎవరు గెలిచినా అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రభావం మరింత పెరుగుతుందన్నారు. G20 సదస్సుకు న్యూదిల్లీ ఆతిథ్యమిచ్చినప్పుడే ఆ విషయం అర్థమైందన్నారు. సోమవారం ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఫిలిఫ్ విద్యార్థులతో ముచ్చటించారు.'ప్రస్తుతం భారత్ ఎంత వేగంగా ఎదుగుతోందో మనం చూస్తున్నాము. ఇక్కడ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న ఎన్నికలను వేం ఉత్సుకతతో గమనిస్తున్నాము. ఇది అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికపై న్యూదిల్లీ ముద్ర మరింత స్పష్టంగా ఉంటుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన G20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహించిందని ఫిలిప్ విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ సదస్సుకు సంబంధించి మొత్తం 28 రాష్ట్రాలు, 8కేంద్ర పాలిత ప్రాంతాలు, 60 నగరాల్లో రెండు వందలకు అనుబంధ సమావేశాలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రపపంచ దేశాల్లో కేవలం భారత్‌కు మాత్రమే ఇది సాధ్యమని అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికపై న్యూదిల్లీ ముద్ర మరింత స్పష్టంగా ఉంటుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన G20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహించిందని ఫిలిప్ విద్యార్థులకు గుర్తు చేశారు.

## ఇజ్రాయెల్‌పై దాడుల ఎఫెక్ట్..

# ఇరాన్‌ భారీ షాకిచ్చిన అమెరికా!

**వాషింగ్టన్ :** తమ కాన్సులేట్ కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అగ్ర రాజ్యం అమెరికా..ఇరాన్‌కు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇరాన్‌కు సంబంధించిన మిస్సైల్, డ్రోన్ ప్రోగ్రామ్‌పై త్వరలోనే నూతన ఆంక్షలు విధించబోతున్నట్టు అమెరికా పేర్కొంది.కాగా, ఇజ్రాయెల్‌పై దాడులకు ప్రతీకారంగా ఆ దేశంపై ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఇరాన్ మిసైల్, డ్రోన్ ప్రోగ్రామ్‌పై త్వరలోనే నూతన ఆంక్షలు విధించబోతున్నట్టు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివాన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే, ఇరాన్‌తో పాటు దాని మిత్రదేశాలు, భాగస్వామ గ్రూపులు కూడా ఈ ఆంక్షల పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో ఇరాన్, దాని క్షిపణి, డ్రోన్ ప్రోగ్రామ్‌తో పాటు ఆ దేశ రివల్యూషనరీ గార్డ్స్, ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా నూతన ఆంక్షలు విధించబోతున్నామన్నారు. మరోవైపు.. యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధాన చీఫ్ జోసెప్ బోరెల్ కూడా ఇరాన్‌పై ఆంక్షలు విధించేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. తమ మిత్రదేశాలు, భాగస్వాములు కూడా ఇరాన్‌పై ఆంక్షలు విధిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. కాగా ఇరాన్‌పై ఆర్థిక పరమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా అధికారులు పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌పై దాడుల అనంతరం ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ప్రపంచ శాంతి కోసం ఇరాన్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగించే ఉ



ద్దేశ్యమేమీ లేదు. ఇజ్రాయెల్ కవ్విస్తే మాత్రం కచ్చితం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా వెనుకాడమని హెచ్చరించింది. దీంతో, ఇరాన్ ప్రకటనపై ఇజ్రాయెల్ ఘాటుగా స్పందించింది. తాజాగా ఇజ్రాయెల్ మంత్రి బెన్నీ గాంట్జ్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటాము. దీని కోసం తగిన సమయం, పద్ధతిని ఎంచుకుంటామని సంచలన కామెంట్స్ చేశారు.


# ఆకట్టుకుంటున్న సలీం ప్రచారం...!



**న్యూఢిల్లీ :** ముర్షిదాబాద్- పశ్చిమబెంగాల్‌లో రాజ కీయంగా అత్యంత ప్రతిష్టాత్మక లోక్‌సభ స్థానాల్లో ఒకటి. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం ఇక్కడ పోటీ చేస్తున్నారు. సలీంకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. నియోజకవర్గంలో సలీం విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీంతో టిఎంసి, బిజెపిలకు చెమటలు పడుతున్నాయి. బ్రిటిష్ పాలనకు ముందు ముర్షిదాబాద్ గ్రేటర్ బెంగాల్ రాజధాని. బ్రిటిష్ వారిని వణికించిన సిరాజ్ ఉద్ దౌలాతో సహా నవాబులే పాలకులు. అనేక స్మారక కట్టడాలతో కూడిన ఈ చారిత్రక ప్రదేశం మత సామరస్యానికి ప్రతీక. 65 శాతం ముస్లిం మైనారిటీ కమ్యూనిటీలతో, ఈ ప్రాంతం విభిన్నత్వానికి ప్రతిరూపం. మెజారిటీ రైతులే. బీడీ పరిశ్రమకు, హస్తకళలకు ప్రసిద్ధి. ఇది చాలా కాలంగా కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన పునాది. చాలా సార్లు ఇక్కడ కమ్యూనిస్టులు గెలిచారు. తృణమూల్ పాలనలో అణచివేతలను తట్టుకుని, సిపిఎం బలంగా పుంజుకుంటోంది. సలీం అభ్యర్థిత్వం అందుకు పెద్ద మేల్కొలుపు. విద్వేషపూరిత రాజకీయాలకు ప్రతినిధిగా ఉన్న బిజెపిని, నిరంకుశ తృణమూల్‌ను ఓడించాల్సిన అవసరాన్ని, దేశ మనుగడ కోసం వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాల్సిన ఆవశ్యకతను సిపిఎం అభ్యర్థి ఎండి సలీం ప్రజలకు వివరిస్తున్నారు. మహిళలు, యువకులు సిపిఎం సభలకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. 2014 వరకు వరుసగా సిపిఎం గెలిచిన ఈ స్థానాన్ని 2019లో టిఎంసి గెలిచుకుంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇక్కడ ఆ పార్టీదే పైచేయిగా ఉంది. అయితే, 2023లో పంచాయతీ ఎన్నికల్లో తీవ్ర హింసను ఎదుర్కొన్న లెఫ్ట్ ఫ్రంట్, కాంగ్రెస్ బలంగా పుంజుకున్నాయి.

# ఆసక్తిగానే ఉన్నా: రాబర్ట్ వాద్రా

**లక్నో :** లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాకుండా.. ఆయన బావ (ప్రియాంక భర్త) రాబర్ట్ వాద్రా పోటీ చేస్తున్నారని వార్తలొస్తున్నాయి. దాదాపు అమేథీ స్థానం నుంచి రాబర్ట్ వాద్రా పోటీ చేయడం ఖరారైనట్టు తెలుస్తోంది. సోమవారం రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నా, పాల్గొనలేకపోయినా.. దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తా. నేను అమేథీ నుంచి పోటీ చేయాలని చర్చలు జరుగుతున్నాయి. నేను ప్రజల సమస్యల్ని వినాలని కోరుకుంటున్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. నేను కూడా రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తిగా ఉన్నా. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటా. ప్రస్తుతం తొందరపడటం లేదు. ఇండియా బ్లాక్‌ని గెలిపించేందుకు రాహుల్, ప్రియాంక చాలా కష్టపడుతున్నారు. రాబోయే కాలంలో దేశంలో లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాము. దేశాన్ని సెక్యులర్‌గా ఉంచుతాం' అని ఆయన అన్నారు. అమేథీ, రాయబరేలీ అభ్యర్థులను కాంగ్రెస్ ఇంకా ప్రకటించక పోవడం గమనార్హం దాదాపు అమేథీ స్థానం నుంచి రాబర్ట్ వాద్రా పోటీ చేయడం ఖరారైనట్టు



తెలుస్తోంది. రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నా, పాల్గొనలేకపోయినా.. దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తా. నేను ప్రజల సమస్యల్ని వినాలని కోరుకుంటున్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. నేను కూడా రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తిగా ఉన్నా. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటా. ప్రస్తుతం తొందరపడటం లేదు.

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని


అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లానే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను, కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేంద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శాస్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతిలోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన - నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది.

# పెరుగును ఇలా తింటే మధుమేహం తగ్గుతుంది



కొందరికి పెరుగు లేకుంటే భోజనం పూర్తికాదు. పెరుగు తింటే లావు అవుతుందనే అపోహ కొంతమందిలో ఉంటుంది. అయినప్పటికీ, పెరుగు యొక్క సాధారణ వినియోగం జీర్ణశయాంతర ప్రేగు యొక్క మైక్రోబయోటా మరియు పర్యావరణ వ్యవస్థను మార్చడానికి సహాయపడుతుంది. వైద్యుల ప్రకారం, ఎటువంటి అదనపు సువాసన లేకుండా సాధారణ పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగులు మధుమేహం మరియు ఇన్సులిన్ నిరోధకత ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగు మధుమేహ ప్రమాదాన్ని తగ్గిస్తుందని చాలా కాలంగా ప్రసిద్ధి చెందింది, అయినప్పటికీ మార్చిలో US ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పెరుగు తినడం వల్ల టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధికారికంగా పేర్కొంది. పెరుగులో లాక్టోబాసిల్లస్ మరియు బిఫిడోబాక్టీరియం వంటి ప్రయోజనకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగులకు దోహదం చేస్తుంది."వారానికి కనీసం 3 సేర్విన్స్ పెరుగు తీసుకోవడం వల్ల సాధారణ జనాభాలో T2D సంభవం యొక్క ప్రమాదాన్ని తగ్గించవచ్చు" అని అధ్యయనం తెలిపింది. డయాబెటీస్ & మెటబాలిక్ సిండ్రోమ్: క్లినికల్ రీసెర్చ్ & రివ్యూస్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. దీని గురించి మీడియాతో మాట్లాడుతూ, సర్ గంగా రామ్ హాస్పిటల్ ప్రిన్సిపల్ డైటీషియన్ వందనా వర్మ, రక్తంలో చక్కెరను నిర్వహించడానికి పెరుగు ఆమోదం పొందింది, ఇది ప్రేగుల ఆరోగ్యాన్ని పెంపొందించే ప్రోబయోటిక్ కంటెంట్ కారణంగా ఉంది. కొన్ని యోగర్ట్‌లలో ప్రోబయోటిక్స్ ఉండకపోవచ్చు లేదా వాటికి అధిక చక్కెరలు జోడించబడతాయి. ఇది వారి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు లీన్ ప్రోటీన్లతో కూడిన సమతుల్య ఆహారంలో పెరుగు తినడం మంచి ఎంపిక. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు, డయాబెటిస్‌ను నియంత్రించడం మరియు తగ్గించడం చాలా కీలకమని ఆహార నిపుణులు తెలిపారు. మధుమేహంతో పోరాడడమే కాకుండా పెరుగులో ఉండే లాక్టోబాసిల్లస్ కేసీ, స్ట్రెప్టోకోకస్ థర్మోఫిలస్ మరియు బిఫిడోబాక్టీరియం జాతులు రోగనిరోధక శక్తిని పెంచి, ఊబకాయాన్ని తగ్గించి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పెరుగు మధుమేహ ప్రమాదాన్ని తగ్గిస్తుందని చాలా కాలంగా ప్రసిద్ధి చెందింది, అయినప్పటికీ మార్చిలో US ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పెరుగు తినడం వల్ల టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధికారికంగా పేర్కొంది. పెరుగులో లాక్టోబాసిల్లస్ మరియు బిఫిడోబాక్టీరియం వంటి ప్రయోజనకరమైన బ్యాక్టీరియా ఉంటుంది.

# ఏ సమయంలో స్నానం చేస్తే మంచిది..?




శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడానికి స్నానం చేయడం చాలా ముఖ్యం. అందుకే ప్రజల దినచర్యలో స్నానం ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. స్నానం శరీరాన్ని శుభ్రపరుస్తుంది. అంతే కాకుండా మానసిక ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. అయితే, కొందరు ఉదయం స్నానం చేస్తారు.. మరికొందరు రాత్రిపూట స్నానం చేస్తుంటారు. అయితే, ఏ టైమ్‌లో స్నానం చేయటం మంచిదో మీకు తెలుసా..? ఉదయం, లేదా రాత్రి ఏ టైమ్‌లో స్నానం చేస్తే మంచిదో తెలసా.? ఇది మన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఎప్పుడైన ఆలోచించారా..? ఎన్నో యేళ్లుగా ఈ స్నాన సమయాల మీద తేడాలు కనిపిస్తూనే ఉన్నాయి. అనేక శాస్త్రీయ ఆధారాల ఆధారంగా స్నాన సమయాలు, అలవాట్లకు సంబంధించి వేర్వేరు వాదనలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఉదయాన్నే తలస్నానం చేయడం ఉత్తమం అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వ్యాయామం చేసిన తర్వాత స్నానం చేస్తే మంచిదని అంటున్నారు. వ్యాయామం తర్వాత శరీరం అలసిపోతుంది, స్నానం శరీరానికి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే సూర్యోదయానికి ముందు, సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు స్నానం చేయడం మంచిదని అంటున్నారు. రాత్రిపూట నిద్రలో బ్యాక్టీరియా, చనిపోయిన చర్మ కణాలు షీట్లు లేదా చర్మంపై పేరుకుపోతాయని వైద్యులు చెబుతున్నారు. ఉదయాన్నే స్నానం చేయడం వల్ల అవన్నీ తొలగిపోతాయి. అంతే కాకుండా ఉదయాన్నే తలస్నానం చేయడం వల్ల సోమరితనం కూడా దూరం అవుతుందని అంటున్నారు. వ్యాయామం చేసిన వెంటనే మీ దినచర్యలో స్నానం చేయాలి.

వ్యాయామం తర్వాత శరీరం అలసిపోయినందున స్నానం చేయడం వల్ల ఉపశమనం లభిస్తుంది. సూర్యోదయం లేదా సూర్యాస్తమయానికి ముందు స్నానం చేయడం ఉత్తమమైనదిగా చెబుతున్నారు. సాయంత్రం స్నానం చేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. రాత్రిపూట స్నానం చేయడం వల్ల వేడి కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరగడం పెరిగి రక్తపోటు సరిగ్గా ఉంటుంది. ఇది గాఢ నిద్రకు కూడా సహాయపడుతుంది. ఒత్తిడిని చాలా దూరంగా ఉంచవచ్చు. రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం వల్ల రోజంతా చర్మంపై పేరుకుపోయిన మురికి, క్రిములు తొలగిపోతాయి. మీ పరుపు శుభ్రంగా, సూక్ష్మక్రిములు లేకుండా ఉంటుంది. తద్వారా మీరు ఆరోగ్యకరమైన నిద్రను పొందగలరు. ఇది వ్యాధుల ప్రమాదాన్ని నిరోధించదు. కానీ, మీకు లేదా మీతో నివసించే వ్యక్తులకు రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటే, బయటి నుండి వచ్చిన తర్వాత స్నానం చేయడం అవసరం. అయితే, రాత్రిపూట తలస్నానం చేయడం వల్ల జుట్టు సరిగా ఆరదు.. దాంతో మైయోసైటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, రాత్రి పూట తలస్నానం చేయడం మానుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తామర వంటి చర్మ సమస్యలతో బాధపడేవారికి రాత్రిపూట స్నానం చేయడం మంచిది.

వాతావరణ కాలుష్యం, దానిలోని కొన్ని హానికరమైన అంశాలు చర్మ సంబంధిత వ్యాధుల పెరుగుదలకు దారితీస్తాయి. రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ చర్మం వాటి నుండి బయటపడుతుంది. అదనంగా పొడి చర్మం ఉన్నవారు లేదా ఎగ్జిమా వంటి చర్మ సమస్యలు ఉన్నవారు రోజువారీ మాయిశ్చరైజర్‌ను ఉపయోగించాలి. కానీ ప్రతిరోజూ చేయడం కొంచెం ఎక్కువ శ్రమతో కూడుకున్నది. అలాంటి సందర్భాలలో రాత్రి స్నానం చేయడం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. అలాగే చాలా మంది రాత్రిపూట స్నానం చేయడానికి ఇష్టపడతారు. దానికి కారణం మంచి నిద్రకోసం. పడుకునే ముందు మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గించుకునేందుకు, రాత్రిపూట చన్నీళ్ల స్నానం చేయడం మీ మంచి నిద్రకు సహజమైన ట్రిగ్గర్‌గా పనిచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం భోజనం చేసిన వెంటనే మీరు స్నానం చేయకూడదు. భోజనం చేసిన తర్వాత ఒకటి నుండి రెండు గంటల తరువాత స్నానం చేయాలి. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు స్నానం చేస్తే కూడా మంచిదే అంటున్నారు నిపుణులు.

## పుచ్చకాయ గింజల ఉపయోగాలు




సమ్మర్ వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరు పుచ్చకాయలు తింటుంటారు. వేసవి తాపాన్ని తగ్గించడంలో పుచ్చకాయ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరు ప్రతి రోజు పుచ్చకాయ తినేందుకు ఇష్టపడుతుంటారు. అయితే పుచ్చకాయ తింటూ వాటి గింజలను పడేస్తుంటారు. కానీ ఆ గింజలు కూడా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని వైద్య నిపుణులు చెపుతున్నారు. పుచ్చకాయ గింజల్లో ప్రొటీన్లు, విటమిన్స్, ఫైబర్?, ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు ఐరన్, కాపర్, జింక్, మాంగనీస్, పొటాషియం వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయట. అలాగే మోనో అన్‌శ్యాచురేటెడ్, పాలీ అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉండడం వల్ల గుండె నొప్పి, గుండెపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు. అంతేకాకుండా, ఈ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంతే కాదు ముఖంపై ముడతలు త్లగించడంలో కూడా పుచ్చకాయ గింజలు బాగా పనిచేస్తాయట. ఇందులోని మెగ్నీషియం, జింక్, ఇతర ఖనిజ లవణాలు చర్మంలోని విష తుల్యాలను తొలగించి.. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుపడతాయంటున్నారు. ఈ గింజల్లో చర్మమే కాదు.. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో పోషకాలు ఉంటాయని చెబుతున్నారు. అందుకే ఇక నుండైనా పుచ్చకాయ తో పాటు వాటి గింజలను కూడా తప్పకుండ తినమని సూచిస్తున్నారు.

## ఎండల్లో తిరిగితే గుండెపోటు వస్తుందా..?





అంటే అవుననే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి. మాములుగా మే నెలలో ఎంత వేడిగా ఉంటుందో..ఈసారి మార్చి రెండో వారం నుండే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 9 దాటితే ఇంట్లో నుండి కాలు బయటపెట్టాలంటే భయపడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ లో చాల జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటుతున్నాయి. ఈ ఎండలకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని..ఎండలు ఎక్కువగా తిరగవద్దని సూచిస్తున్నారు. కరోనా తర్వాత హార్ట్ ఎటాక్ మరణాలు ఎక్కువగా నమోదు అవుతున్న సంగతి తెలిసిందే. వయసు తో సంబంధం లేకుండా చాలామంది చనిపోతున్నారు. ఇక ఇప్పుడు విపరీతమైన ఎండల వల్ల కూడా హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. శరీరాన్ని ఆయిల్ మెషిన్ తో డాక్టర్లు పోలుస్తూ... వేడి సమయంలో అది ఎక్కువగా పనిచేస్తుంది అని చెపుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకోవాలంటే.. గుండె మాములు కంటే ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. ముఖ్యంగా స్కిన్ విషయంలో.. చమటను బయటికి పంపేందుకు హార్ట్ ఎక్కువగా పనిచేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఎండాకాలంలో ఎక్కువగా చమట పట్టడం వల్ల.. ఫ్లూయిడ్స్ లాస్ అవుతాం. దీంతో రక్తం చిక్కబడి.. పంప్ చేయడం గుండెకు కష్టం అవుతుంది. దీనివల్ల గుండె మీద ఒత్తిడి ఎక్కువై సరిగ్గా పనిచేయదు అని డాక్టర్లు చెపుతున్నారు. ఈ ఎక్స్ ట్రా వర్క్ లోడ్ వల్ల హార్ట్ ఎటాక్ రావడం, హార్ట్ ఫెయిల్ అవ్వడం లాంటివి జరుగుతాయట.

## తులసి నీరు ఆరోగ్య ప్రయోజనాలు..?



పొద్దున్నే తులసి నీరు తాగడం మన గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని రుజువయ్యింది. దీని వినియోగం గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ తగ్గించడంలో సహాయపడుతుంది. తులసి నీరు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా పనిచేస్తుంది, ముఖ్యంగా ఫ్లూ, దగ్గు మరియు కోవిడ్ భయం మధ్య, ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది సాధారణ జలుబు మరియు ఫ్లూ వంటి లక్షణాల చికిత్సకు కూడా సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడంతో పాటు రక్తపోటును కూడా తగ్గిస్తుంది. మీరు నోటిపూతతో ఇబ్బంది పడుతుంటే, తులసి నీరు మీకు ప్రయోజనకరంగా ఉంటుంది.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తులసి నీరు అద్భుతమైనది. తులసి నీటిని రోజువారీ తీసుకోవడం కార్బోహైడ్రేట్లు, కొవ్వుల జీవక్రియను సులభతరం చేయడానికి సహాయపడుతుంది. ప్రతిరోజూ తులసి నీటిని తీసుకోవడం వల్ల ప్రేగు కదలికలు మెరుగుపడతాయి, అజీర్ణం, ఇతర జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. ఇది శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి కూడా సహాయపడుతుంది. తులసి నీటిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాకుండా ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని కూడా ఇస్తాయి. తులసి నీరు కొన్ని శ్వాసకోశ వ్యాధులను నివారిస్తుంది. ఇది ఇమ్యునోమోడ్యులేటరీ, యాంటిట్యూసివ్ మరియు ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది.తులసి శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ (స్ట్రెస్ హార్మోన్)ను సమతుల్యం చేయడంలో సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది నిరాశ, ఆందోళన వివిధ లక్షణాలను తగ్గిస్తుంది. తులసి నీరు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మంచి జీర్ణవ్యవస్థ అంటే త్వరగా బరువు తగ్గడం. ఇంతలో, పేలవమైన జీర్ణవ్యవస్థ బరువు పెరగడానికి దారితీస్తుంది.తులసిలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి నోటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి మరియు మొత్తం నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.అంతేగాక తులసిలో యూజీనాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది.

## బ్రేక్ ఫాస్ట్ మానేస్తున్నారా...?



అల్పాహారం రోజులో అత్యంత ముఖ్యమైన మొదటి భోజనం. ఎందుకంటే ఇది రాత్రిపూట సుదీర్ఘ గ్యాప్‌ను తొలగిస్తుంది.మీ శరీరానికి రోజు ప్రారంభించడానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఆరోగ్యకరమైన అల్పాహారం పోషకాలు, ఖనిజాలతో సమృద్ధిగా ఉండాలి. ఇది మీ శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. మీరు సగటున 6-8 గంటల నిద్ర తర్వాత ఆహారం తీసుకోకపోతే రోజును ప్రారంభించే శక్తి మీకు ఉండదు. కాబట్టి ఉదయాన్ని బ్రేక్ ఫాస్ట్ చేయాలని నిపుణులు చెబుతుంటారు. కొందరు క్రమం తప్పకుండా అల్పాహారం తింటారు. కానీ కొందరు ఆలస్యంగా నిద్రలేవడం, సమయానికి పనికి వెళ్లడం కోసం అల్పాహారం మానేస్తారు. మీరు కూడా అలాగే చేస్తున్నారా..? అయితే మనం బ్రేక్ ఫాస్ట్ మానేయడం వల్ల మన శరీరంలో జరిగే మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇంటి పనుల్లో బిజీగా ఉండడం వల్ల చాలా మంది అల్పాహారం మానేసి ఆఫీసుకు పరుగులు తీస్తుంటారు. దీని వల్ల బరువు పెరగడంతో పాటు తలనొప్పి, శక్తి లేకపోవడం వంటి సమస్యలు కూడా మొదలవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అల్పాహారం మానేస్తే బరువు తగ్గరు. బదులుగా బరువు పెరుగుతారు. మీరు బరువు తగ్గడానికి అల్పాహారం స్కిప్ చేస్తుంటే అప్పుడు ఈ అలవాటు మీ బరువును పెంచుతుందని గుర్తుంచుకోండి. నిద్రలేచిన వెంటనే శక్తితో కూడిన పోషక విలువలు కలిగిన అల్పాహారాన్ని తినడం అలవాటు చేసుకోండి. ఈ విధంగా తినడం వల్ల రోజంతా మీ ఆకలి కూడా తగ్గుతుంది. మీరు అతిగా తినే అవకాశం తగ్గుతుంది. దీనితో మీరు జంక్ ఫుడ్‌ను నివారించవచ్చు. పోషకమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవచ్చు. కాబట్టి, మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే స్థూలకాయాన్ని నివారించడానికి పోషకాహారమైన అల్పాహారం తినడం ఒక్కటే మార్గం. తరచుగా అల్పాహారం దాటవేయడం వల్ల ఆకలిగా అనిపిస్తుంది. ఇది తరచుగా జంక్ ఫుడ్ వాతావరణాన్ని కూడా సృష్టిస్తుంది. ఇలా చేయడం వల్ల రోజంతా అలసటగా, శక్తి లేమిగా అనిపిస్తుంది. అయితే మీరు క్రమం తప్పకుండా ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకుంటే ఇది జరగదు. కాబట్టి మీ బ్లడ్ షుగర్, ఇన్సులిన్, ఎనర్జీ లెవల్స్ స్థిరంగా ఉంచుకోవడానికి క్రమం తప్పకుండా ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండి. అల్పాహారం తినడం వల్ల మీ శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను తిరిగి నింపుతుంది. రోజంతా పని చేయడానికి మీ మెదడుకు శక్తిని ఇస్తుంది. అల్పాహారం తీసుకోవడం అలవాటు చేసుకోవడం వల్ల మీ ఎదుగుదల మెరుగుపడుతుంది. అల్పాహారం మానేయడం వల్ల వచ్చే ప్రధాన దుష్ప్రభావాలలో జుట్టు రాలడం ఒకటి.

కాబట్టి, మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే స్థూలకాయాన్ని నివారించడానికి పోషకాహారమైన అల్పాహారం తినడం ఒక్కటే మార్గం. తరచుగా అల్పాహారం దాటవేయడం వల్ల ఆకలిగా అనిపిస్తుంది. ఇది తరచుగా జంక్ ఫుడ్ వాతావరణాన్ని కూడా సృష్టిస్తుంది. ఇలా చేయడం వల్ల రోజంతా అలసటగా, శక్తి లేమిగా అనిపిస్తుంది. అయితే మీరు క్రమం తప్పకుండా ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకుంటే ఇది జరగదు. కాబట్టి మీ బ్లడ్ షుగర్, ఇన్సులిన్, ఎనర్జీ లెవల్స్ స్థిరంగా ఉంచుకోవడానికి క్రమం తప్పకుండా ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండి.



# టుక్ టుక్.. సరి కొత్త టైటిల్

చిత్రవాహిని, ఆర్ వై జి బ్యానర్లు తమ తాజా చలనచిత్రం టైటిల్ "టుక్ టుక్" టైటిల్ పోస్టర్ ని శ్రీ రామ నవమి సందర్భంగా విడుదల చేశారు. విచిత్రమైన ఆటో ఈ పోస్టర్ లో చాలా ఆకర్షణీయంగా ఉంది. చూడడానికి ఏదో ఫాంటసీ చిత్రాన్ని తలపించేలా పోస్టర్ లుక్ ఉంది. సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, "టుక్ టుక్" ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంది, అసలు కథలో ఆ ఆటో పాత్ర ఏంటి అనేది ముందు ముందు యూనిట్ సభ్యులు ఇచ్చే అప్డేట్స్ లో చూసి తెలుసుకోవాలిసి ఉంది. పోస్టర్ లో అంశాలని బట్టి ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో సెట్ చేయబడింది. అనేక ఫాంటసీ ఎలెమెంట్స్ కూడా ఈ పోస్టర్ లో కనిపిస్తున్నాయి. రాహుల్ రెడ్డి, లోక్కు సాయి వరుణ్ మరియు శ్రీరాములు రెడ్డి నిర్మించిన "టుక్ టుక్" క్రియేటివ్ తరహాలో ప్రేక్షకుల మనన్నలు పొందుతుంది. పోస్టర్ లో హీరో నో హీరోయిన్ ఓ కాకుండా ఈ ఆటో పెట్టడం వెనుక ఉన్న కథాంశం ఏంటి అనేది కూడా ప్రేక్షకులు చర్చించుకుంటున్నారు. దీనికి సంతు ఓంకార్ సంగీతం అందించారు మరియు హార్థిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. "టుక్ టుక్" ఒక ఉత్తేజకరమైన సినిమాటిక్ రైడ్గా ఎక్స్పీరియన్స్ చెయ్యడానికి ప్రేక్షకులు సిద్దంగా ఉన్నట్టు ఈ పోస్టర్ రెస్పాన్స్ బట్టి అర్ధమవుతుంది.




# సమంత నయా హెయిర్‌స్టైల్ చూశారా..?

అందం, అభినయంతోపాటు స్టన్నింగ్ యాక్టింగ్‌తో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది చెన్నై సుందరి సమంత. గతేడాది ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సామ్.. ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. సోషల్ మీడియాలో చురుకుగా ఈ భామ ఎప్పటికపుడు ఏదో ఒక పోస్ట్ పెడుతూ వార్తల్లో నిలుస్తుంటుంది. తాజాగా సామ్ తన హెయిర్‌స్టైల్‌ను మార్చేసుకుంది. కొంత డ్రామాను మీ ముందుకు తీసుకొస్తున్నా.. అనే క్యాప్షన్‌తో సామ్ నయా హెయిర్ స్టైల్ మేకింగ్ వీడియో ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తోంది. మరోవైపు వైట్ షార్ట్ డ్రెస్‌లో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ స్టిల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమంత కొత్త సినిమాలేమి ప్రకటించలేదు.

# టీచర్.. తెలంగాణ అంకాపూర్ కథ



తెలంగాణలోని అంకాపూర్ అనే గ్రామం నేపథ్య కథతో తెరకెక్కిస్తున్న చిత్రం 'టీచర్'. కలర్స్ స్వాతి, నిఖిల్ దేవాదుల, నిత్యశ్రీ, రాజేంద్రగౌడ్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కలర్స్ స్వాతి టీచర్ పాత్రలో కనిపించనుంది. '90స్‌ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్‌సిరీస్ ఫేమ్ ఆదిత్యహాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ మేదారం నిర్మాత. దర్శకుడు మాట్లాడుతూ 'చదువు అంతగా రాని ముగ్గురు డల్ స్టూడెంట్స్ కథ ఇది. ఓ టీచర్‌ని కలిసిన తర్వాత వారి జీవితం ఎలా మారిందనేది ఆసక్తికరంగా ఉంటుంది. సరదా సన్నివేశాలు, అందమైన.. అమాయకమైన ప్రేమ, భావోద్వేగాలతో ప్రతి ఒక్కరి హృదయాలను స్పృశిస్తుంది. ఆద్యంతం వినోదంతో మెప్పిస్తుంది' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: అజీమ్ మహమ్మద్, సంగీతం: సిద్ధార్థ్ సదాశివుని, రచనదర్శకత్వం: ఆదిత్య హసన్.




# డిసెంబర్‌లో నితిన్ 'రాబిన్‌హుడ్'.. ప్రకటించిన మైత్రీ మూవీ మేకర్స్

నితిన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.

ఇందులో నితిన్ స్పోర్ట్స్ బైక్ మీద కూర్చొని స్టైలిష్‌గా ఉన్నారు. ఈ సినిమాలో నితిన్ దొంగ పాత్రలో కనిపిస్తారని, . హ్యూమరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుందని, నితిన్ క్యారెక్టర్ టీజర్‌కు మంచి స్పందన లభించిందని చిత్ర బృందం పేర్కొంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయి శ్రీరామ్, సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఆర్ట్: రామ్‌కుమార్, రచనదర్శకత్వం: వెంకీ కుడుముల.

# పసిడి, వెండి పరుగో పరుగు..! తొలిసారిగా రికార్డు స్థాయికి ధర..!



బంగారం, వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైకి చేరిన బంగారం ధరలు మంగళవారం మార్కెట్‌లో మరోసారి భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లలో తీవ్ర ప్రభావం పడుతున్నది. పెరుగుతున్న ధరలతో సామాన్యులకు అందకుండాపోతున్నది. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మదుపరులు బంగారంపై పెట్టుబడుల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగి.. ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,385.35 డాలర్లు పలుకుతున్నది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 2,401.90 వద్ద కొనసాగుతున్నది. మిడిల్ ఈస్ట్‌లో సంక్షోభం, సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలతో పసిడికి విపరీతంగా డిమాండ్ నెలకొన్నది. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిన్నర వరకు బంగారం ఔన్స్‌కు 3వేల డాలర్ల మార్క్‌ను దాట వచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక స్పాట్ వెండి ఔన్స్‌కు 28.69 డాలర్లు పలుకుతున్నది. ఇదిలా ఉండగా దేశీయ మార్కెట్లలో మంగళవారం బంగారం ధరలు ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరింది. తొలిసారిగా రూ.75వేలకు చేరువైంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.900 పెరిగి తులం రూ.67,950కి ఎగిసింది. 24 క్యారెట్ల పసిడిపై రూ.980కి పెరిగి తులానికి రూ.74,130కి చేరింది. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,700 పెరగ్గా.. 24 క్యారెట్ల పసిడి రూ.74,950కి పెరిగింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పుత్తడి రూ.67,950 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.74,130కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,100 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.74,280కి పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల స్వర్ణం రూ.67,950కి చేరగా.. 24 క్యారెట్ల బంగారం రూ.74,130కి ఎగిసింది. మరో వైపు బంగారంతో వెండి ధర సైతం పోటీపడుతున్నది. మంగళవారం ఒకే రోజు వెండి రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. ఢిల్లీలో కిలోకు రూ.87వేల మార్క్‌ను చేరుకొని రికార్డు స్థాయికి చేరింది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో తొలిసారిగా రూ.90,500 ధర పలుకుతున్నది.

## రూ.లక్ష కోట్లకు పైగా ఐఫోన్ ఎగుమతులు.....!



**న్యూఢిల్లీ :** మన దేశం నుంచి యాపిల్ ఐఫోన్ల ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. 2022-23లో 6.27 బిలియన్ డాలర్ల (సుమారు రూ.52000 కోట్ల) విలువైన ఐఫోన్లు ఎగుమతి కాగా, 2023-24లో ఈ మొత్తం రెట్టింపై 12.1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1,00,430 కోట్ల) విలువైనవి ఎగుమతి అయ్యాయి.ఇదే సమయంలో దేశం నుంచి మొత్తం అన్ని కంపెనీల స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు కూడా 12 బి. డాలర్ల (సుమారు రూ. 99,600 కోట్ల) నుంచి 16.5 బి. డాలర్ల (సుమారు రూ. 1.37 లక్షల కోట్ల)కు చేరాయి. భారత్‌లో యాపిల్ ఫోన్ల తయారీ పెరగడం, ఎగుమతుల విలువ పెరిగేందుకు కారణమైందని ద ట్రేడ్ విజన్ ఎల్ఎల్‌సీ పేర్కొంది. 'భారత్‌లో తయారీ కార్యకలాపాలను పెంచాలని యాపిల్ నిర్ణయించింది. అంతర్జాతీయ అనిశ్చితుల మధ్య తన సరఫరా వ్యవస్థను చైనా బయటకు విస్తరించాలని యాపిల్ భావించడం ఇందుకు కారణమ'ని తెలిపింది. ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల(పీఎల్ఐ) పథకం తరహా భారత ప్రభుత్వ చర్యల వల్ల యాపిల్ వంటి కంపెనీలు స్థానిక తయారీ కోసం మరిన్ని పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని ట్రేడ్ విజన్ వైస్ ప్రెసిడెంట్(సేల్స్, మార్కెటింగ్) మోనికా ఒబెరాయ్ అంచనా వేశారు. భారత్ తయారీ ఐఫోన్లపై అమెరికన్ల మక్కువ: భారత్ నుంచి ఫోన్లను దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో అమెరికాదే తొలిస్థానం. 2023-24లో భారత్ నుంచి 6బి.డాలర్ల (సుమారు రూ.50,000 కోట్ల) విలువైన స్మార్ట్‌ఫోన్లను అమెరికా దిగుమతి చేసుకుంది. ఇందులో ఐఫోన్ల వాటానే 5.46 బి. డాలర్లు (రూ.45,300 కోట్లు)గా ఉంది. అంతక్రితం ఏడాది నమోదైన 2.1 బి. డాలర్ల (సుమారు రూ.17,400 కోట్ల) తో పోలిస్తే ఈమొత్తం చాలా ఎక్కువ. భారత్‌లో తయారైన ఐఫోన్లపై అమెరికా వినియోగదార్లు మక్కువ చూపడాన్ని ఇది ప్రతిఫలిస్తోంది.

## వృద్ధిలో మనమే టాప్.. అంచనాలు పెంచిన ఐఎంఎఫ్





**వాషింగ్టన్ :** భారత వృద్ధి రేటు అంచనాలను అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సవరించింది. 2024లో మన దేశం 6.8 శాతం వృద్ధిని నమోదు చేయొచ్చని అంచనా వేసింది.ఈ ఏడాది జనవరిలో వెలువరించిన అంచనాల్లో వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని పేర్కొన్న ఆ సంస్థ.. తాజాగా 30 బేసిస్ పాయింట్లు పెంచింది. దేశీయంగా డిమాండ్ పెరగడం, పనిచేసే వయసు కలిగిన జనాభా పెరగడం వంటివి వృద్ధికి దోహదం చేసే అంశాలుగా పేర్కొంది. దీంతో ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవనుంది. ఇదే కాలానికి పొరుగున ఉన్న చైనా 4.6 శాతం వృద్ధిని నమోదు చేయొచ్చని ఐఎంఎఫ్ పేర్కొంది. 2024లో భారత్ 6.8 శాతం వృద్ధి నమోదు చేయొచ్చని పేర్కొన్న ఐఎంఎఫ్.. 2025లో 6.5 శాతం వృద్ధి చెందొచ్చని అంచనా వేసింది.

## బ్యాంకులకు షాకిచ్చిన ఆర్బీఐ.......




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలు బ్యాంకులపై కొరడా ఝులిపిస్తోంది. నిబంధనలు పాటించిన బ్యాంకులపై చర్యలకు దిగుతోంది. రూల్స్ ఉల్లంఘించే బ్యాంకులను లైసెన్స్ రద్దు, భారీ జరిమానాలు, లావాదేవీలలో ఆంక్షలు తదితర చర్యలు చేపడుతుంది.పలు బ్యాంకులపై ఆంక్షలు మరింత కఠినతరం చేస్తోంది ఆర్బీఐ. అయితే ఆర్బీఐ బ్యాంకులపై తీసుకుంటున్న చర్యల కారణంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది ఉ ఒదని చెబుతోంది. ముంబైకి చెందిన సర్వోదయ సహకార బ్యాంకు ఆర్థిక పరిస్థితి దిగజారుతున్న దృష్ట్యా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఉచ్చును మరింత కఠినతరం చేసింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్) ప్రతాప్‌గఢ్‌పై అనేక ఆంక్షలు విధించింది ఆర్బీఐ. దీని కింద ఇప్పుడు రెండు బ్యాంకుల ఖాతాదారులు తమ డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు పరిమితి విధించారు. మీరు పరిమితి కంటే ఎక్కువ ఉపసంహరించుకోలేరు. ముంబైకి చెందిన సర్వోదయ కో-ఆపరేటివ్ బ్యాంక్ నుండి రూ.15,000 మాత్రమే విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతి లభించింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఉన్న నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నుండి వినియోగదారులు రూ.10,000 మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు. ఆర్‌బిఐ విధించిన ఈ పరిమితి తర్వాత ఇప్పుడు రెండు బ్యాంకులు ఆర్‌బీఐ ఆమోదం లేకుండా ఎలాంటి రుణం, అడ్వాన్స్‌లను మంజూరు చేయడం లేదా పునరుద్ధరించడం సాధ్యం కాదు. సెంట్రల్ బ్యాంక్ ప్రత్యేకంగా అన్ని సేవింగ్స్ బ్యాంక్ లేదా కరెంట్ ఖాతాలు లేదా డిపాజిటర్ ఏదైనా ఇతర ఖాతా నుండి మొత్తం బ్యాలెన్స్ నుండి రూ. 15,000 కంటే ఎక్కువ విత్‌డ్రా చేయలేమని తెలిపింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా విడుదల చేసినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. దీని అర్థం బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిందని కాదు. సహకార బ్యాంకులపై ఆంక్షలు విధించిన తర్వాత, అర్హత కలిగిన డిపాజిటర్లు డిఐసిజిసి నుండి రూ. 5 లక్షల వరకు తమ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు అర్హులు అని ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఆంక్షలు ఏప్రిల్ 15, 2024 న వ్యాపారం ముగియడంతో 6 నెలల పాటు అమలులో ఉంటాయని ఆర్బీఐ తెలిపింది.

## పెట్రో ధరలకు రెక్కలు...?



**న్యూఢిల్లీ :** దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ఇతరత్రా ఇంధనాల ధరలు పెరగనున్నాయా?.. అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయిప్పుడు. దేశ ఇంధన అవసరాలు దాదాపు 80 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై భారీగానే ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఆందోళనలు గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని ఎగదోస్తాయని కూడా వారు అంటున్నారు. ఇదే జరిగితే దేశీయంగా ఇంధన ధరలు పరుగులు పెట్టడం ఖాయమని హెచ్చరిస్తున్నారు. ఈ నెల 1న సిరియాలోని ఇరాన్ కాన్సులేట్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కూడా దీన్ని ధ్రువీకరించింది. నిర్దిష్ట లక్ష్యాలను గురిపెడుతూ ఈ దాడి జరిగిందని పేర్కొన్నది. దీంతో ఇజ్రాయెల్ సైనిక స్థావరాలే లక్ష్యంగా 300లకుపైగా డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి ఇజ్రాయెల్ స్పందించే తీరునుబట్టి గ్లోబల్ మార్కెట్లు నడుస్తాయని అంటున్నారు. ఇరాన్ దాడుల మధ్య నిరుడు అక్టోబర్ నుంచి ఎప్పుడూ లేనంతగా ముడి చమురు ధరలు శుక్రవారం పెరిగాయి. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఇరాన్‌పై ప్రతీకార దాడుల్లో తాము పాల్గొనబోమని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు స్పష్టం చేశారు.

## చమురు ధరల మంట..! 90 డాలర్లు దాటిన బ్యారెల్ ధర




**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఆందోళనలు చమురు ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై భారీగానే ఉండొచ్చని తెలుస్తోంది. ఫ్యూచర్ మార్కెట్‌లో మంగళవారం బ్యారెల్ చమురుపై 0.5 శాతం పెరిగి 90.58 డాలర్లకు చేరింది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఆందోళనతో భారత్‌లో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ఇతరత్రా ఇంధనాల ధరలు పెరగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశ ఇంధన అవసరాలు దాదాపు 80 శాతం దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఆందోళనలు గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరల పెరుగుదలకు కారణం కానుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశీయంగా ఇంధన ధరలు ఎగిసిపడనున్నాయని హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి ఇజ్రాయెల్ స్పందించే తీరును బట్టి గ్లోబల్ మార్కెట్లు నడుస్తాయని అంటున్నారు. యుద్ధ మేఘాలతో రెండేళ్లలో ఎప్పుడూ లేనంతగా ముడి చమురు ధరలు పెరిగాయి. హార్ముజ్ జలసంధి ద్వారా జరిగే రవాణాకు అంతరాయం ఏర్పడితే గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలు మరింత ఎగిసిపడొచ్చని అంచనా వేస్తున్నారు. ఒమన్, ఇరాన్ మధ్య ఉన్న ఈ జలసంధి ద్వారానే 20 శాతం ప్రపంచ ముడి చమురు సరఫరా అవుతుంది. ఇప్పటికే ఇజ్రాయెల్‌తో సంబంధాలున్న ఓ వాణిజ్య నౌకను ఈ జలసంధిలో ఇరాన్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఒపెక్ కూటమి సభ్యదేశాలైన సౌదీ అరేబియా, ఇరాన్, యుఎఇ, కువైట్ ,ఇరాక్‌ల నుంచి ఈ జలసంధి ద్వారానే పెద్ద ఎత్తున చమురు రవాణా జరుగుతుంది. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి అధిక చమురును దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ టాప్‌లో ఉంది.

## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా.. భారత్ పేద దేశమే: ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి



**హైదరాబాద్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఊహించినట్టుగా 2029కల్లా ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా.. ఇంకా పేద దేశంగానే ఉంటుందేమోనన్న అనుమానాన్ని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వ్యక్తం చేశారు. కాబట్టి సంబురాలకు తావు లేదన్నారు. సోమవారం ఇక్కడ పుస్తకావిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ.. సౌదీ అరేబియా ధనిక దేశమైనప్పటికీ.. అభివృద్ధి చెందిన దేశం కాబోదని గుర్తుచేశారు. అలాగే ప్రపంచంలో అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించినా.. ఇక్కడి పేదరికం అంతమైపోయినట్టు కాదన్నారు. దేశంలో 140 కోట్లకుపైగా జనాభా ఉన్నదని, ఇక్కడ అధిక ఉత్పత్తికి జనమే కారణమన్న ఆయన.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచినంత మాత్రాన ఇక్కడి పేదరికం అంతా పోతుందని కాదని అన్నారు. ఈ క్రమంలోనే తలసరి ఆదాయం విషయంలో భారత్ 139వ స్థానంలో ఉన్నదని గుర్తుచేశారు. ఇక 2047కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ప్రధాని మోదీ చేసిన ప్రకటనపైనా దువ్వూరి స్పందించారు. అందుకు ప్రభావవంతమైన చట్టాలు, బలమైన రాజ్యం, జవాబుదారీతనం, స్వతంత్రంగా పనిచేసే సంస్థ లు అవసరమని అన్నారు.అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రులు ప్రణబ్ ముఖర్జీ, పీ చిదంబరంలు వడ్డీరేట్ల తగ్గింపునకు ఆర్బీఐపై ఒత్తిడి తెచ్చేవారని, తద్వారా దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాలను ఎక్కువగా చూపే ప్రయత్నం చేసేవారని దువ్వూరి సుబ్బారావు అన్నారు.

గరుడ వార్త



# శిల్పాశెట్టి దంపతుల రూ.98 కోట్ల ఆస్తులు అటాచ్



బిట్ కాయిన్లతో మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రముఖ నటి శిల్పాశెట్టి దంపతులపై చర్యలు చేపట్టింది. ఆమె భర్త రాజ్‌కుంద్రాకు చెందిన రూ.97.79 కోట్ల స్థిర, చరాస్తులను అటాచ్ చేసింది. ఇందులో జుహూ లోని ఓ నివాస ఫ్లాట్ శిల్పాశెట్టి పేరు మీద ఉన్నట్టు తెలిపింది. దీంతోపాటు పుణెలోని ఓ నివాస బంగ్లా, రాజ్‌కుంద్రా పేరు మీదున్న ఈక్విటీ షేర్లను అటాచ్ చేసినట్టు వెల్లడించింది. ముంబైకి చెందిన వేరియబుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 2017లో 'గెయిన్ బిట్ కాయిన్ ఫోంజీ స్కీమ్' ను నిర్వహించింది. ఇందులో భాగంగా బిట్ కాయిన్లలో పెట్టుబడులు పెడితే నెలకు 10 శాతం లాభాలు వస్తాయని ఆశ చూపి మల్టీ లెవెల్ మార్కెటింగ్ (ఎంఎల్ఎం) పద్ధతిలో ఏజెంట్ల ద్వారా ముంబై, ఢిల్లీ నగరాల్లో అమాయకుల నుంచి రూ.6600 కోట్లు వసూలు చేశారు. ఈ మోసం బయటపడటంతో సంస్థ, దాని ప్రమోటర్లపై ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ స్కామ్ మాస్టర్‌మైండ్ అయిన అమిత్ భరద్వాజ్ నుంచి రాజ్‌కుంద్రా 285 బిట్ కాయిన్లను తీసుకున్నట్టు ఈడీ పేర్కొంది. వీటితో ఉక్రెయిన్‌లో బిట్ కాయిన్ మైనింగ్ ఫామ్‌ను ఏర్పాటు చేయాలని రాజ్‌కుంద్రా ప్రణాళికలు వేసినట్టు తెలిపింది. ఈ కాయిన్లు ఇప్పటికీ అతడి వద్దనే ఉన్నాయని, ప్రస్తుత మార్కెట్ ప్రకారం వాటి విలువ రూ.150 కోట్లకు పైనే ఉంటుందని వెల్లడించింది. ఈ క్రమం లోనే కేసు దర్యాప్తులో భాగంగా రాజ్‌కుంద్రా ఆస్తులను అటాచ్ చేసింది.

### ఇది ప్రజాపాలనా? లేదా ప్రజలపై ప్రతీకార పాలనా? :

# రేవంత్‌పై నిప్పులు చెరిగిన ఆర్ఎస్పీ




హైదరాబాద్ : భువనగిరి గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకులు, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఇది ప్రజా పాలనా..? లేదా ప్రజలపై ప్రతీకార పాలనా..? అని రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఆర్ఎస్పీ సూటిగా ప్రశ్నించారు. డాక్టరో, ఇంజినీరో కావాలని చదువుకోవడానికి వచ్చిన ప్రశాంత్ ఫుడ్ పాయిజన్‌తో చనిపోవడం అత్యంత విషాదకరమని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఇదే భువనగిరిలో రెండు నెలల క్రితం ఇద్దరు పేద అమ్మాయిలు సంక్షేమ హాస్టల్‌లో ఉంటూ ఉరేసుకుని చనిపోయారు. ఈ ఘటనలపై రేవంత్ రెడ్డి స్పందించలేదు. గుండె లేని వ్యక్తి, పట్టపగలే అబద్దాలు చెప్పే వ్యక్తి మనకు సీఎంగా ఉండాల్నా..? మన బిడ్డల ప్రాణాలు ఇతని చేతిలో పెడుదామా..? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. ఒక్కసారి ఆలోచించండి అని కోరారు. ఏప్రిల్ 10వ తేదీన ప్రశాంత్ డయేరియాకు గురయ్యాడు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చికిత్స అందించాడు. 12వ తేదీన అతని ఆరోగ్యం మరింత క్షీణించింది. అయినా కూడా తరగతులకు హాజరయ్యాడు. భువనగిరి సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ గత 6 రోజులుగా స్కూల్‌కు రావడం లేదు. అక్కడున్న ఆర్వో ప్లాంట్ కూడా పని చేయడం లేదు. ఇదీ తెలంగాణ గురుకులాల్లోని పరిస్థితి. తెలంగాణలోని సంక్షేమ పాఠశాలలకు బాధ్యులైన మంత్రి ఎవరో తెలుసా..? అది మరెవరో కాదు రేవంత్ రెడ్డి! ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పాఠశాలను సందర్శించలేదు..! గురుకులాల పనితీరును కూడా ఆయన సమీక్షించలేదు. ఇలాంటి నాయకులు అవసరమా? మన జీవితాలు ముఖ్యం కాదా? రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి తప్పుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఇరాన్ స్వాధీనం చేసుకున్న షిప్‌లోని భారత మహిళ తిరిగి రాక



తిరువనంతపురం: ఇరాన్ స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ కార్గోషిప్‌లో 17 మంది భారతీయ సిబ్బంది ఉన్న సంగతి తెలిసిందే. ఆ సిబ్బందిలోని కేరళ మహిళ స్వదేశానికి చేరుకున్నది. భారతీయ డెక్ క్యాడెట్ ఆన్ టెస్సా జోసెఫ్ గురువారం తన రాష్టానికి తిరిగి వచ్చింది. కొచ్చిన్ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో స్థానిక పాస్‌పోర్ట్ అధికారి ఆమెను రిసీవ్ చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కాగా, ఇరాన్ ప్రభుత్వం, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం సమిష్టి కృషితో కేరళలోని త్రిసూర్‌కు చెందిన భారతీయ డెక్ క్యాడెట్ ఆన్ టెస్సా జోసెఫ్ గురువారం కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు సురక్షితంగా చేరుకుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెల 13న ఇరాన్ ఆర్మీ స్వాధీనం చేసుకున్న ఆ కార్గో షిప్‌లో ఉన్న మిగతా 16 మంది భారతీయ సిబ్బంది సంక్షేమం, వారిని స్వదేశానికి రప్పించేందుకు ఇరాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది.

# బీజేపీ ఎంపీ తన కుమార్తెకు తండ్రని ఆరోపించిన మహిళపై కేసు



లక్నో: బీజేపీ ఎంపీ తన కుమార్తెకు తండ్రని ఒక మహిళ ఆరోపించింది. ఆ ఎంపీ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ మహిళతో సహా ఆరుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ఎంపీ రవి కిషన్ శుక్లా తన కుమార్తెకు తండ్రి అని అపర్ణా సోని అలియాస్ అపర్ణా ఠాకూర్ ఆరోపించింది. ముంబై పోలీస్ స్టేషన్‌లో దీని గురించి ఆమె ఫిర్యాదు చేసింది. ఏప్రిల్ 15న లక్నోలో మీడియా సమావేశం నిర్వహించడంతోపాటు ఈ విషయాన్ని వెల్లడించింది. కాగా, రవికిషన్ భార్య ప్రీతి శుక్లా మంగళవారం రాత్రి హజ్రత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అండర్ వరల్డ్‌తో సంబంధాలున్నాయంటూ అపర్ణా ఠాకూర్ తనను బెదిరించడంతోపాటు రూ.20 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపించింది. డిమాండ్‌ను నెరవేర్చకపోతే తన భర్త రవి కిషన్‌ను తప్పుడు అత్యాచారం కేసులో ఇరికించి ఆయన ప్రతిష్టను దెబ్బతిస్తానని అపర్ణాతోపాటు ఇతరులు తనను బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో అపర్ణా ఠాకూర్, ఆమె భర్త రాజేష్ సోనీ, కూతురు షెనోవా సోనీ, కొడుకు సొనాక్ సోనీ, సమాజ్‌వాదీ పార్టీ నేత వివేక్ కుమార్ పాండేతోపాటు జర్నలిస్టు ఖుర్షీద్ ఖాన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# నాంపల్లి కోర్టులో కరెంట్ కట్.. చీకట్లోనే వాదనలు విన్న జడ్జి

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా కరెంట్ కోతలు కొనసాగుతున్నాయి. కరెంట్ ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని నాంపల్లి కోర్టులో కూడా గురువారం కరెంట్ పోయింది. మధ్యాహ్నం సమయంలో ఓ కేసుకు సంబంధించి క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తుండగా, పవర్ కట్ అయింది.

# ఓటేసిన స్లిప్ లభిస్తే ఎలా ఉంటుంది?



న్యూఢిల్లీ: ఓటరుకు ఓటింగ్ తర్వాత వివిపాట్ స్లిప్ లభించాలని, తర్వాత ఓటరు దానిని చూసి బ్యాలెట్ బాక్స్ లో వేసే అవకాశం ఉండాలని న్యాయవాది నిజామ్ పాషా అన్నారు. దానిపై న్యాయమూర్తి ఖన్నా 'గోప్యత హననం జరగదా?' అన్న ప్రశ్న లేవనెత్తారు. ఎన్నికల సంఘం ఈవిఎం పై అనుమానాలను తొలగించే విధంగా వాదించింది. ఓటింగ్ కు ముందు ఓటింగ్ మిషన్లు అన్నింటితో మాక్ పోల్ జరుగుతుందని వివరించింది. ఇక పోటీ చేసే అభ్యర్థి ఏదేని ఐదు శాతం మిషన్లను చెక్ చేసుకోడానికి అనుమతి ఉంటుందని తెలిపింది. ప్రతి మిషన్ కు వేర్వేరు పేపర్ల సీల్ ఉంటుంది. ఓట్ల లెక్కింపుకు మిషను వెళ్లినప్పుడు సీల్ చెక్ చేసుకునే అవకాశం ఉంటుంది. తన ఓటు ఎటు వెళ్లిందని ఓటరు ఎలా చెక్ చేసుకోవచ్చునని కోర్టు ప్రశ్నించినప్పుడు అధికారి ఇందుకు తాము ఆయా సమయాలలో చైతన్య అభియాన్ నడుపుతుంటామని తెలిపారు. ఏ అసెంబ్లీకి ఏ ఈవిఎం మిషన్ వెళుతుందన్నది ముందస్తుగా నిర్ణయం కాదని ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికలు ముగియగానే ఎవిఎం మిషన్లను స్ట్రాంగ్ రూమ్ లలో ఉంచడం జరుగుతుందన్నది. తర్వాత అభ్యర్థి వచ్చాకే కౌంటింగ్ రోజున రూమ్ ను తెరవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోర్టు 'ఓటరుకు స్లిప్ లభ్యం కాగలదా?' అని ప్రశ్నించింది. దానికి ఎన్నికల సంఘం 'ఇవ్వొచ్చు, కానీ దాని వల్ల ఓటు గోప్యత ఉల్లంఘనకు ఆస్కారం ఉంటుంది. దీనికి తోడు ఓటింగ్ స్లిప్ బూత్ వెలుపలకి చేరితే, ఓటరుకు కూడా కొన్ని సమస్యలు ఏర్పడవచ్చు. ఆ స్లిప్ ను ఎలా ఉపయోగించుకుంటారనేది చెప్పలేం' అని పేర్కొంది. 'వివి పాట్ స్లిప్ లనే లెక్కించడం కుదరదా?' అని కోర్టు ప్రశ్నించగా, 'పేపర్ చాలా సన్నగా ఉంటుంది, అంటుకునేదిగా ఉంటుంది, వాటిని లెక్కించడం అంత సులభంగా ఉండదు' అని వివరించింది. దానికి కోర్టు 'ఓటింగ్ ప్రక్రియ అంతా నమ్మదగినదిగా ఉండాలి' అని పేర్కొంది. దీనికి ఎన్నికల సంఘం ఈ సందర్భంగా 'ఫ్రీక్వెంట్లీ ఆస్క్డ్ క్వశ్చన్స్' జారీ చేస్తాం. ప్రతి ప్రశ్నకు అందులో జవాబు లభిస్తుంది' అని తెలిపింది.

# వివిప్యాట్లపై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్





న్యూఢిల్లీ: ఇవిఎంల ద్వారా వేసే ఓట్లను, ఓటర్ వెరిఫైయబుల్ పపర్ ఆడిట్ ట్రయల్(వివిప్యాట్)తో 100 శాతం క్రాస్ చెక్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ పిటిషన్లపై ఎన్నికల కమిషన్ వాదనలు విన్న అనంతరం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. అంతకుముందు దీనిపై ధర్మాసనం ఎదుట ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రక్రియకు, ఇవిఎంలు, వివిప్యాట్‌ల పనితీరుకు సంబంధించి ఎటువంటి అపోహలకు అవకాశం ఇవ్వరాదని ఎన్నికల కమిషన్‌ను ధర్మాసనం ఆదేశించింది.

వివిప్యాట్ స్లిప్పులను 100 శాతం లెక్కించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇవిఎంల ద్వారా నిర్వహించే ఓటింగ్, కౌంటింగ్ ప్రక్రియను సంపూర్ణంగా వివరించాలని ధర్మాసనం ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నోర్టు లోపల, కోర్టు వెలుపల ఉన్నవారిలో అపోహలను మీరు కాని, ఎన్నికల కమిషన్ అధికారి కాని నివృత్తి చేయాలని ఇసి తరఫు న్యాయవాదిని న్యాయమూర్తులు కోరారు. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, ఊహించనిది ఏదో జరుగుతోందన్న అపోహలు ఎవరైనా తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. అభ్యర్థుల ప్రతినిధుల ప్రమేయం ఎలా ఉంటుంది..ట్యాంపరింగ్‌ని ఎలా నివారించవచ్చు సమగ్రంగా వివరించాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్‌ను ధర్మాసనం కోరింది. వివిప్యాట్లకు, ఇవిఎంలకు మధ్య లెక్కల్లో తేడా వస్తే పరిస్థితి ఏమిటని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. తాను ఓటు వేశానన్న నమ్మకాన్ని ఓటరులో కల్పించడానికి వివిప్యాట్ స్లిప్‌ను ఓటరుకు ఇస్తే ప్రమాదమేమిటని ధర్మాసనం ప్రశ్నించింది. దీనికి ఆ అధికారి జవాబిస్తూ ఓట్ల గోప్యతపై ప్రభావం చూపుతుందని, ఉద్దేశపూర్వకంగా మోసం చేసే అవకాశం కూడా ఉందని చెప్పారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ కేరళలోని కాసర్‌గోడ్ జిల్లాలో ఇటీవల జరిగిన మాక్ పోల్ సందర్భంగా బిజెపి అభ్యర్థికి అదనంగా ఓట్లు వచ్చాయన్న ఆరోపణల గురించి తెలుసుకుని తమకు వివరణ ఇవ్వాలని ఇసి తరపు న్యాయవాది మనీందర్ సింగ్‌ను కోర్టు ఆదేశించింది.

కాగా..మాక్ పోల్ సందర్భంగా బిజెపి అభ్యర్థికి సంబంధించి ఇవిఎంలు, వివిప్యాట్లలో ఒక ఓటు అదనంగా వచ్చినట్లు వెలువడిన వార్తలను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ తరఫున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తెలిపారు. ఈ వార్తలను క్రాస్ చెక్ చేయాలని ధర్మాసనం ఇసి తరఫు న్యాయవాదిని కోరింది. భోజన విరామం అనంతరం ధర్మాసనం తిరిగి వచిరారణ చేపట్టగా ఆ వార్తలను పరిశీలించిన తర్వాత అందులో నిజం లేదని తేలిందని ఇసి అధికారి తెలిపారు. ఆయన వాదనలు పూర్తిగా విన్న ధర్మాసనం మీరు చెబుతున్న దానికి, బయట లభిస్తున్న సమాచారానికి పొంతన కుదరడం లేదని స్పష్టం చేసింది. ఓటర్ల నమ్మకాన్ని, ఎన్నికల కమిషన్ యంత్రాంగ సమగ్రతను కాపాడేందుకు అపోహలను తొలగించాల్సిన అవసరం మాత్రం ఉందని పేర్కొంది.


ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ అధికారి ఇవిఎంల ద్వారా జరిగే ఓటింగ్ ప్రక్రియను కోర్టుకు వివరించారు. కంట్రోల్ యూనిట్, బ్యాలట్ యూనిట్, వివిప్యాట్ల గురించి ఆయన వివరించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అప్పటికప్పుడు ఎంపిక చేసిన వివిఎంలకు చెందిన ఐదు వివిప్యాట్ పేపర్ స్లిప్పులను మాత్రమే లెక్కించాల్సి ఉండగా దీన్ని 100 శాతానికి పెంచాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికల తొలి దశ ఫిబ్రవరి 19న శుక్రవారం ప్రారంభం కానున్నది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 102 లోక్‌సభ నియోజకవర్గాలలో తొలి దశలో పోలింగ్ జరగనున్నది.

# భద్రాద్రిలో కనులపండువగా శ్రీరామ మహా పట్టాభిషేకం



భద్రాద్రి కొత్తగూడెం : శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో గురువారం భద్రాద్రి దివ్యక్షేత్రం పులకించిపోయింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్టించిన రామయ్య భక్తకోటికి నేనున్నానంటూ కొండంత అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే, ఆ ప్రాంతమంతా శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోయింది. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. ఖడ్గం చేతబట్టి కిరీటాన్ని ధరించిన రాములవారిని చూసి భక్తజనం మురిసిపోయింది. శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో రమాదేవి గవర్నర్‌కు స్వాగతం పలికారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆ తర్వాత గవర్నర్ మిథిలా ప్రాంగణానికి చేరుకుని మహా పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు గవర్నర్.

## మోడీ ప్రకటనలన్నీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలే : సీతారాం ఏచూరి ధ్వజం



కోజికోడ్ ( కేరళ ) : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న ప్రకటనలన్నీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాయని, దీనిపై ఎన్నికల కమిషన్‌కు తాను ఫిర్యాదు చేశానని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడించారు. గురువారం ఉత్తర కేరళ జిల్లాలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. మోడీని, బీజేపీని వామపక్షం వ్యతిరేకించడం లేదని , మౌనంగా ఉంటోందని కాంగ్రెస్, యుడిఎఫ్ చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టారు. ఆ ఆరోపణలు సరికావన్నారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అరెస్టయిన రాజకీయనేతల్లో మొదటి నేతను తానేనని గుర్తు చేశారు. అలాగే 370 ఆర్టికల్ రద్దు తరువాత కశ్మీర్‌లో రాజకీయ నాయకులను నిర్బంధించారని, దానిపై సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది వామపక్ష పార్టీయేనని స్పష్టం చేశారు. ఎన్నికల బాండ్లను వ్యతిరేకించింది కూడా సీపీఎంయేనని పేర్కొన్నారు. ఈ విషయాల్లోనే కాకుండా మిగతా సమస్యలపై కూడా కాషాయ పార్టీని వ్యతిరేకించడం లోనూ, నిలదీయడం లోనే సిపిఎం ముందున్నట్టు చెప్పారు. బీజేపీని వ్యతిరేకించడం లేదని సీపీఎంపై ఆరోపణలు చేసే వారు ఇవన్నీ తెలుసుకోవాలని సూచించారు. సిపిఎం వటకర అభ్యర్థి కేకే శైలజపై సోషల్ మీడియాలో తీవ్రమైన, అసభ్యకరమైన ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఏచూరి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు ఎవరైనా ఔచిత్యాన్ని పాటించాలని హితవు పలికారు. నేతలు ఎవరైనా ఎదుటివారిని విమర్శించ వచ్చు. అవి పార్టీ పరంగా, విధానాలు పరంగా ఉండాలే తప్ప అసత్యాలు ప్రకటిస్తూ, వ్యక్తిగతంగా కించపరుస్తూ మాట్లాడకూడదన్నారు. ఇదిలా ఉండగా సిపిఎం వటకర అభ్యర్థి కేకే శైలజపై సోషల్ మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై కాంగ్రెస్ మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ కార్యకర్తపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com